నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్
మంగళవారం | 30 జులై 2024 | www.navatelangana.com

నేషనల్ కన్స్యూమర్ కమిషన్ జిల్లా చైర్మెన్‌గా అరుణ

నవతెలంగాణ-అమీన్‌పూర్



నేషనల్ కన్స్యూమర్ కమిషన్ జిల్లా చైర్మెన్‌గా సంగారెడ్డి పట్టణ శివారు బీరంగూడకు చెందిన చక్రవర్తుల అరుణ నియామకమయ్యారు. హైదరాబాద్‌లోని సరస్వతీ పరిషత్ ఆడిటోరియంలో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి సమావేశంలో ఈ మేరకు ప్రకటించారు. అనంతరం జిల్లా చైర్మెన్‌గా ఎన్నికైన చక్రవర్తుల అరుణకు జాతీయ చైర్మెన్ ఎంవీఎల్ నాగేశ్వరరావు చేతులమీదుగా నియామక పత్రాన్ని అందించారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర చైర్మెన్ నల్ల మాస శ్రీకాంత్‌గౌడ్‌కి చక్రవర్తుల అరుణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో కన్స్యూమర్ రైట్స్ గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తానని స్పష్టం చేశారు.

జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు సిద్దిపేట విద్యార్థి

నవతెలంగాణ-సిద్దిపేట



జులై 27, 28 వరకు హైదరాబాద్ కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఇంటర్ డిస్ట్రిక్ట్ తైక్వాండో చాంపియన్షిప్‌లో సిద్దిపేట జిల్లా తైక్వాండో విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు సిద్దిపేట జిల్లా తైక్వాండో కార్యదర్శి రాచకొండ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ క్యాడెట్ విభాగంలో ఎం.విజయ్, నరసింహ గోల్డ్ మెడల్, ఎం.బిందు సిల్వర్ మెడల్, డి. ప్రహ్లాదిక, బి.సుదాన్స్ బ్రాంజ్ మెడల్ సాధించారనీ తెలిపారు. గోల్డ్ మెడల్ సాధించినవారు ఆగస్టు 1 నుంచి 4వ వరకు విశాఖపట్నంలో జరిగే జాతీయ స్థాయి తైక్వాండో పోటీలలో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర తైక్వాండో అధ్యక్షులు సతీష్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ కుమార్, జిల్లా తైక్వాండో గౌరవ అధ్యక్షులు వేలేటి రాధాకృష్ణ శర్మ, ఉపాధ్యక్షులు డాక్టర్ పి.రామ్ మోహన్, మెరీడియన్ విద్యాసంస్థల డైరెక్టర్ వంగ దేవేందర్ రెడ్డి క్రీడాకారులను అభినందించారు.



స్నిఫర్ డాగ్‌తో వాహన తనిఖీ

నవతెలంగాణ-జహీరాబాద్

అక్రమాలను, అక్రమ రవాణాను అరికట్టేందుకు ఎస్పీ సిహెచ్.రూపేశ్ ఆదేశాలతో క్లూస్ టీమ్‌కు చెందిన స్నిఫర్ డాగ్ సాయంతో బీదర్ ఎక్స్‌రోడ్డు దగ్గర మెగావెహికల్ చెకింగ్ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ కాశీనాథ్ మాట్లాడుతూ.. గంజాయి, మత్తు పదార్థాల అక్రమ రవాణా లాంటివి గుట్టుచప్పుడు కాకుండా చేస్తున్న వారి భరతం పట్టేందుకే ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఎవరైనా ఈ కార్యక్రమాలను చేపడుతు న్నట్లు తెలిస్తే 100 నెంబర్‌కు ఫోన్ ద్వారా తెలపాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.



దర్మాపూర్ వద్ద వాహన తనిఖీ..

నవతెలంగాణ-రాయికోడ్

మండల పరిధిలోని దర్మాపూర్ గ్రామ చౌరస్తా వద్ద ఎస్ఐ కృష్ణయ్య ఆధ్వం ్యంలో సోమవారం వాహన తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడ ుతూ.. వాహనాల్లో గుట్కా, గంజాయి తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ద్విచక్ర వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ తప్పనిసరిగా ధరించా లన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బోనాల నిర్వహణకు సాయం

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని పెద్దమ్మగూడెం గ్రామంలో బోనాల పండుగను పురస్కరించుకొని నిర్వాహకుల విజ్ఞప్తి మేరకు ఎల్లన్న గారి మల్లేష్ యాదవ్ రూ.5,000 ఆర్థిక సాయం అందించినట్టు పెద్దమ్మగుడి యువనేత వై.శివకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతర నిర్వాహకులు పర్ష బుచ్చయ్య, పర్ష సర్వయ్య, పర్ష రాజు, హర్ష వెంకటేష్, సీత శ్రీనివాస్, పర్ష మల్లేష్, గుర్రాల హనుమంతు, ఎల్లన్నగారి శివకుమార్, గుర్రాల కుమార్, ఎల్లన్నగారి ఎల్లేష్ పాల్గొన్నారు.

రైతుల సమస్యలు ప్రభుత్వానికి పట్టదా

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ మల్లేశం



నవతెలంగాణ-నర్సాపూర్

సమస్యలు పరిష్కరించాలని కొండ పోచమ్మ భూ నిర్వాసితులు గత 18 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తుంటే వారి (రైతుల) సమస్యలు ప్రభుత్వానికి పట్టదాని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎ.మల్లేశం ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నర్సాపూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో దీక్షలు చేస్తున్న నిర్వాసితులను సోమవారం ఆయన హాజరై సంఘీభావ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఈ ప్రాంతం నుంచి రీజనల్ రింగ్ రోడ్, కాళేశ్వరం ప్రాజెక్టు కాలువ నిర్మాణంతోపాటు హై టెన్షన్ విద్యుత్ వైర్ వెళ్లడంతో ఈ ప్రాంతంలోని రైతుల భూములు అందులో పోయాయన్నారు. ఉన్న భూములు కొండపోచమ్మ ప్రాజెక్టు కాలువ నిర్మాణంలో పోతే రైతులు బ్రతికేది ఎట్లా అని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు నడుస్తున్న సందర్భంగా అసెంబ్లీలో చర్చ జరిపి కొండపోచమ్మ భూ నిర్వాసితులకు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే భూ నిర్వాసితుల పక్షాన సీపీఐ(ఎం) పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు నాగరాజు, లోక్‌సత్తా పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ కన్వీనర్ చంద్రశేఖర్, రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా అధ్యక్షులు మైసయ్య యాదవ్, రైతులు మహేష్ గౌడ్, నరసింహారెడ్డి, అంజా గౌడ్, నారాయణ, రామ కిషన్, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

సామాజిక చైతన్య దీక్షలను జయప్రదం చేయాలి

- ఉమ్మడి మండల అధ్యక్షులు కృష్ణస్వామి, శ్రీనివాస్



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో డిల్లీలో చేపట్టే సామాజిక చైతన్య దీక్షలను మాలలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని హుస్నాబాద్, అక్కన్నపేట మండలాల అధ్యక్షులు బూరుగు కిష్టస్వామి, యాస శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో ఆగస్టు 7, 8, 9 తేదీలలో ఢిల్లీలో జరిగే సామాజిక చైతన్య దీక్షల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాలల పలు సామాజిక సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీ పార్లమెంట్ స్ట్రీట్‌లో సామాజిక చైతన్య దీక్షలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ దీక్షలకు జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్, జాతీయ సామాజిక ఉద్యమ నేతలు హాజరు కానున్నాట్లు పేర్కొన్నారు. దీక్షలలో కార్యక్రమంలో పాల్గొనేందుకు సిద్దిపేట జిల్లా నుంచి మాలలు దళిత గిరిజన బహుజన సంఘాలు మేధావులు భారీ సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో హుస్నాబాద్ మండల ప్రధాన కార్యదర్శి బందేల హరీష్ బాబు, నోముల బాలయ్య, జెల్ల రమేష్, బోజు రమేష్, జాల శ్రీనివాస్, సంపత్, గడిపే బాలు, లావుడ్య బీక్య నాయక్ వేణు, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తం

- డీపీఓ ఆదేశాలు బేకాతర్!
- ప్రతివారం డ్రై డే నిర్వహించాలనే నిబంధన గాలికి
- ప్రత్యేక అధికారులు వారి వారి శాఖలకే పరిమితం
- చెత్తాచెదారంతో నిండిపోయిన మురుగు కాలువలు
- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-ఝరాసంగం



గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తమై.. ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. ప్రత్యేక అధికారులు వారి వారి శాఖలకే పరిమితం అవుతుండడంతో.. గ్రామాల్లో పారిశుధ్యం పడకేసింది. ప్రతీ వారం నిర్వహించే డ్రై డేను సక్రమంగా అమలు చేయట్లేదు. ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఓ టీముగా ఏర్పడి.. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని డీపీఓ ఆదేశించినప్పటికీ.. గ్రామాల్లో ఆ దిశగా అమలు జరగట్లేదు. ఓ పక్క వానలు.. మరోపక్క పడకేసిన పారిశుధ్యం నేపథ్యంలో ప్రజలు అనారోగ్యం పాలై ఆసుపత్రుల్లో చేరుతున్నారు.

సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్టల్స్ పక్కన ఉన్న పరిసరాలు, మురుగు కాలువలు, మండల పరిధిలోని ఆయా గ్రామాల రోడ్లు చెత్తాచెదారంతో నిండి అపరిశుభ్రంతో దర్శనమిస్తున్నాయి. దాంతో, వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని గ్రామస్తులు, విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. గ్రామస్తులు ఉపయోగించిన చెత్తాచెదారంతో పాటు ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ వస్తువులన్నీ ఒకే చోట పడేయడంతో డంపింగ్ యార్డులను తల పిస్తుంది. ప్లాస్టిక్ చెత్త రోడ్డు పక్కనే పడేయడంతో తీవ్రమైన దుర్వాసన వస్తుంది. రోడ్డు పక్కన గుండా మేధపల్లి, ఈదులపల్లికి రాకపోకలు సాగించే స్థానిక గ్రామస్తులు, కళాశాల విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. దోమలు వ్యాప్తి చెందడంతో ఆ చుట్టుపక్కలనున్న నివాస గృహాల వారు ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా బొప్పన్‌పల్లి గ్రామంలో ప్రధాన రోడ్డుపై మురుగు నీరు పారుతున్నది. ఈ రోడ్డు మార్గంపై బోరేగావ్, జీర్లపల్లి, జునేగావ్, ఇస్లాంపూర్, ఎడకులపల్లి గ్రామాలకు రాకపోకలు సాగిస్తారు. అంతేకాకుండా నిత్యం జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. మురికి కాలువలు చెత్తాచెదారంతో నిండిపోయి దుర్వాసనతో పాటు దోమలు మరింత వృద్ధి చెందే అవకాశం ఉందని దానివల్ల వ్యాధులు మరింత ప్రభలే అవకాశముంటుందని విద్యార్థులు, గ్రామస్తులు భయపడు తున్నారు. తక్షణమే పంచాయతీ అధికారులు స్పందించి గ్రామంలో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించి, భవిష్యత్తులో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

డ్రైడే నిర్వహించాలని నిబంధన గాలికి..

గ్రామాల్లో ప్రతీ శుక్రవారం డ్రైడే నిర్వహించి మంచినీటి పైప్లైన్ల లీకేజీ, మురుగు కాలువల పరిశుభ్రత, ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించి బ్లీచింగ్ పౌడర్ వంటి వాటిని చల్లాలని జిల్లా కలెక్టర్ ఆదేశిం చినా.. కిందిస్థాయి అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిసున్నట్లు ఆయా పరిసరాలను చూస్తుంటే ఇట్టే అర్థమవుతుంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో మురికి కాలువలు పరిసరాలన్నీ నిండుకుండలా దర్శనమిస్తున్నాయి. దాంతో చెత్తాచెదారం అంతా కాలువలోనే నిండిపోయి దుర్వాసన వెదజల్లే అవకాశాలు లేకపోలేదు. గ్రామాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తే తప్ప మరో పరిస్థితులు కనబడడం లేదు.

గ్రామాల్లో కనిపించని ప్రత్యేక అధికారులు..

గ్రామాలలో ప్రజా ప్రతినిధుల పదవీకాలం ముగిసిన సంగతి తెలిసిందే. మొన్న సర్పంచులు.. ఈనెల 4న ఎంపీటీసీలు తమ తమ పదవులకు వీడ్కోలు పలికారు. దీంతో ప్రభుత్వం ఎంపీటీసీల స్థానంలో జిల్లాస్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించింది. జిల్లా పరిషత్ నుండి జరిగే కార్యకర్తలన్నిటిని వీరికే అప్పగించింది. కానీ మండల ప్రత్యేక అధికారులు గానీ, జిల్లా స్థాయి నుండి ఎంపికైన ప్రత్యేక అధికారులు గానీ గ్రామాలలో ఇప్పటివరకు పర్యవేక్షణ చేపట్టింది లేదు. వారి వారి శాఖలకే పరిమితవుతూ.. అత్యవసర పరిస్థితులలో మండల స్థాయి కార్యాలయాలకు పరిమితమవుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలి అవకాశాలు ఉన్నప్పటికీ ప్రత్యేక అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు.

డీపీఓ ఆదేశాలు బేకాతర్..!

భారీ వర్షాలు కారణంగా గ్రామాల్లో ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు టీం వర్క్‌గా గ్రామంలో తిరిగి మెరుగైన పారిశుధ్యం నిర్వహించాలని, పాత ఇండ్లు ఉన్న వారిని గుర్తించి వారికి గవర్నమెంట్ బిల్డింగ్‌లో పునరావాసం కల్పించాలని ఈ విషయం టామ్ టామ్ ద్వారా తెలియపరచాలని, వాగులు వంకలు లోకల్ ప్రాంతాల్లో ప్రజలు వెళ్లకుండా కర్రలతో బార్కెట్స్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే వాటర్ స్టాగ్నెట్ కాకుండా చూసుకోవాలని, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వాటి నివారణ చర్యలు తీసుకొని పబ్లిక్ అవేర్నెస్ కల్పిస్తూ మంచి వాతావరణంలో ఉండేటట్లు చూడాలని సూచించారు. అంతే కాకుండా వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని కాచి చల్లార్చిన నీళ్లు తాగాలని, కరెంటు స్తంభాలు, ట్రాన్స్ఫారం దగ్గర పశువులు షాక్ గురి అయ్యే అవకాశం ఉన్నందున అక్కడికి వెళ్లకుండా చూసుకోవాలని వాటికి కంపకాన్ని కట్టలతో కూడిన బార్గెట్స్ ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి మండల స్థాయి అధికారులతో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆదేశాలు జారీ చేశారు. అయినా అవేమీ పట్టనట్లు కింది స్థాయి అధికారులు నిమ్మకునీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు.


ఇటీవలే పారిశుధ్యంపై సమీక్షిస్తున్న డీపీఓ..

పారిశుద్ధంపై దృష్టి సాధించాలి



గ్రామంలో మురికి కాలువలన్నీ చెత్తాచెదారంతో నిండిపోయి దర్శనం ఇస్తున్నాయి. మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తున్నది. బొప్పన్పల్లి గ్రామంలో మురుగునీరు వర్షపు నీరు కలిసి రోడ్లపైనే ప్రవహిస్తుంది. బోరేగావ్ గ్రామానికి వెళ్లాలంటే మొరుగునీటి పైనుండే వెళ్లాల్సి వస్తోంది. దీంతో ద్విచక్ర వాహనాలపై వెళ్లాలంటే ఎక్కడ జారి పడతా మనే భయం నెలకొంటుంది. కొన్ని నెలలుగా ఈ సమస్యకు పరిష్కారం చూపడం లేదు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

\- చిన్న బశెట్టి, బోరెగావ్

ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు

- నిర్మాణం మాటునా.. ఇసుక దందా కూడా!
- గూడెంలో బహిరంగంగానే ఇసుక నిల్వలు
- ప్రభుత్వ సెలవు రోజుల్లో భారీగా తరలింపు
- సీపీ ఆదేశాల అమలు అంతంతే

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని కల్లేపల్లి రెవెన్యూ శివారులోని గూడెం గ్రామ సర్వే నంబర్ 321లో గతంలో పలువురు గ్రామస్తులు అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు, ఎస్ఐ నరేశ్ రెడ్డి ఆధ్వర్యంలో తొలగించి సుమారు 7 ఎకరాల ప్రభుత్వ భూమిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న భూమిని గ్రామాభివృద్ధి పనులకు కేటాయించేలా ప్రతి పాదనలు సిద్ధం చేస్తామని అధికారులు ప్రకటించారు. ప్రస్తుతం అధికారులు స్వాధీనం చేసుకున్న భూమిలో గ్రామంలో కొందరు అధికార పార్టీ అంటూ.. అక్రమ నిర్మాణాలకు తెరలేపారు. దాంతో గ్రామస్తులు ఇటీవల పంచాయతీ కార్యదర్శికి.. అక్రమ నిర్మాణాలకు అనుమతులు జారీ చేయ్యొద్దంటూ ఫిర్యాదు కూడా చేశారు. ప్రభుత్వ భూమిలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను త్వరితగతిన తొలగించేలా అధికారులు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

నిర్మాణం మాటునా ఇసుక దందా..

ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మాణం చేపడుతూనే.. మరో దిక్కు నిర్మాణం మాటునా అక్రమ ఇసుక దందాకు తెరలేపారు. ప్రభుత్వ సెలవు రోజుల్లో మండల పరిధిలోని మోయతుమ్మెద వాగు ఇసుకను పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో తరలించి అక్రమ నిర్మాణం అవరణంలో భారీగా యథేచ్ఛగా ఇసుక నిల్వలు ఏర్పాటు చేయడం గమనార్హం. అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను ప్రభుత్వ సెలవు రోజు, రాత్రి వేళల్లో సిద్దిపేట పట్టణానికి ఇసుక మాఫీయాదారుడు తరలిస్తున్నాడని గ్రామస్తులు బాహాటంగానే చెబుతున్నారు. రాత్రి వేళల్లో మండల కేంద్రం నుంచి అక్రమ ఇసుక రవాణ సాగిస్తున్న పుటికీ.. సంబంధిత అధికారులు చూసిచూడట్టు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మండలాధికారులు స్పందించి.. అక్రమాలకు ఆజ్యం పోస్తున్నారన్న విమర్శలను తిప్పికొట్టేల నిజాయితీగా విధులు నిర్వర్తించాలని పలువురు కోరుతున్నారు.

సీపీ ఆదేశాల అమలు అంతంతే...

ఈనెల 24న సిద్దిపేట సీపీ అనురాధ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి చట్ట వ్యతిరేక,అక్రమ ఇసుక రవాణపై కఠినంగా వ్యవహరించాలని శాఖ అధికారులకు అధేశించారు. కాగా సీపీ అధేశాలను అధికారులు అమలు చేయడంలో అలసత్వం ప్రదర్శించడం వల్లే మండలంలో యథావిధిగా అక్రమ ఇసుక రవాణ జోరుగా సాగుతుందనే వదంతులు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సీపీ అధేశాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అధికారులను గాగీల్లపూర్, గూడెం గ్రామాల ప్రజలు కోరారు.



పై అధికారుల ఆదేశానుసారం చర్యలు..

321 సర్వే నంబర్‌లో సుమారు 7 ఎకరాల భూమిని అధికారులు ప్రభుత్వ భూమిగా గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ భూమిలో ఇంటి నిర్మాణ అనుమతి కోసం స్థానికుడు దరఖాస్తు చేసుకున్నాడు. గ్రామస్తులు జిల్లా కలెక్టర్, రెవెన్యూ కలెక్టర్, డీపీఓ, తహసీల్దారుకు ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలకు అనుమతులివ్వద్దంటూ ఫిర్యాదు చేశారు. పై అధికారుల ఆదేశానుసారం చర్యలు తీసుకుంటాం.

\-లావణ్య, గూడెం పంచాయతీ కార్యదర్శి

నేరాలకు పాల్పడేవారు ఒక్కసారి ఆలోచించాలి

- నేరాలను మానుకుని.. స్వమార్గంలో నడుచుకోవాలి
- అదనపు ఎస్పీ సంజీవరావు

నవతెలంగాణ-జహీరాబాద్

నేరాలనే ప్రవృత్తిగా ఎంచుకున్న వారు.. ఆ వృత్తిని మానుకుని స్వ మార్గంలో నడవాలని జిల్లా అదనపు ఎస్పీ సంజీవరావు సూచించారు. జహీరాబాద్‌లోని స్థానిక డీఎస్పీ కార్యాలయంలో సోమవారం విలేకరు లతో మాట్లా డుతూ.. నేరాలను అదుపు చేసేందుకు రోజురో జుకు ఎన్నో రకాల సాంకేతిక పరిజ్ఞానాలను వినియోగిం చడం జరుగ ుతున్నదన్నారు. అందువల్లే నేరాలను అదుపు చేయడంలో జిల్లా ముందంజలో ఉన్నదన్నారు. ప్రస్తుతం భూముల ధరలు పెరగడంతో.. కుటుంబ సభ్యుల మధ్య తగాదాలు, కక్షలు, దాడుల కేసులు పెరిగినాయన్నారు. నూతన చట్టాల వల్ల నేరస్తులు ఎక్కడో ఒకచోట శిక్షించబడుతారన్నారు. జహీరాబాద్ పట్టణం లోని కోహినూర్ దాబా వద్ద జరిగిన బంగారం దొంగ తనం కేసును త్వరలోనే చేధిస్తామ న్నారు. జిల్లాలో రౌడీ షీటర్ల పట్ల ప్రభుత్వం, పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారన్నారు. ఇప్పటికే రౌడీ షీటర్లందరినీ గుర్తించి.. సత్ప్రవర్తనతో మెలగాలని కౌన్సిలింగ్ ఇచ్చినట్టు గుర్తు చేశారు. నూతన చట్టాల్లో ఎఫ్ఐఆర్ నమోదుకు 15 రోజుల సమయం కేవలం కుటుంబ తగాదాలు, భూతగాదాలు ,ఆర్థిక లావా దేవీలకు మాత్రమే ఉందని.. దాన్ని పూర్తిగా తెలుసుకోని వారు రకరకాలుగా మాట్లాడడం ప్రజలను తప్పుదోవ పట్టించడమే అన్నారు. నూతన చట్టాల పట్ల పూర్తిగా అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి కి ఉన్నద న్నారు. జిల్లాలో దొంగతనానికి గురైన ఫోన్‌లను సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి తక్షణమే స్వాధీనం పర్చుకుం టున్నామన్నారు. అదే మాదిరిగా బ్యాంకుల్లో లావాదేవీలకు సంబంధించి ఆర్థిక నేరాలకు పాల్పడుతున్న వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నామన్నారు. జహీరాబాద్ నియోజక వర్గంలో నేరాలను అదుపు చేసేందుకు డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి సమక్షంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. నేరాల సంఖ్య తగ్గినప్పటికీ నేరాల విధానంలో అనేక మార్పులు చోటు చేసుకోవడం జరుగుతు న్నదని.. వాటన్నింటిని నిర్మూలించేందుకు పోలీస్ వ్యవస్థ కూడా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నద న్నారు. ప్రధా నంగా వైద్యరంగం, రెవెన్యూ రంగాలపై ఫిర్యాదులు ఎక్కు వగా వస్తున్నాయని.. సంబంధిత శాఖల ఉన్నత అధికా రుల కు ఈ విషయం గురించి ఎప్పటికప్పుడు తెలియజేస్తు న్నావ న్నారు. అనంతరం కోహినూర్ వద్ద బస్సులో దొంగతనం జరిగిన సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఈ సమావేశంలో సీఐ శివలింగం, చిరాకుపల్లి ఎస్సై రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పోలీసులమని చెప్పి బంగారు ఉంగరం చోరీ..

నవతెలంగాణ-రాయికోడ్



పోలీసులమని చెప్పి బురిడీ కొట్టింటి ఓ వ్యక్తి బంగారు ఉంగరాన్ని ఇద్దరు వ్యక్తులు కాజేశారు. ఈ ఘటన మండల కేంద్రమైన రాయికోడ్‌లో సోమవారం జరిగింది. ఎస్సై కృష్ణయ్య తెలిపిన వివరాల ప్రకారం.. రాయికోడ్ గ్రామానికి పట్లోళ్ల సంగప్ప సోమవారం మధ్యాహ్నం తనసొంత టీవీఎస్ ఎక్సెల్‌పై నాగ్వార్ శివారులో గల తన వ్యవసాయ భూమిలో పనిచేస్తున్న కూలీలకు సమోసాలు తీసుకుపోతుతున్నాడు. ఈ క్రమంలో జంబిగి చౌరస్తా తర్వాత తుంకుల విట్టల్ వ్యవసాయ భూమి దగ్గరకు రాగానే.. ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు సంగప్పను ఆపారు. తాము పోలీసు లమని.. వాహనాల్లో గంజాయి తరలిస్తున్నారా అని తనిఖీ చేస్తున్న ట్టు చెప్పారు. అంతేకాకుండా వారి వద్ద గల గంజాయి ప్యాకెట్లను కూడా చూపించారు. అనంతరం చేతులకు అలా ఉంగరాలు ధరించొద్దని చెబుతూ.. సంగప్ప వేలు నుంచి ఉంగరాన్ని తీసి ఓ పేపర్‌లో చుట్టి.. అతిని బైక్ బ్యాగులోనే పెట్టినట్టుగా నమ్మించారు. ఆ బంగారు ఉంగరంతో ఉడాయించారు. అసలు విషయం తెల్సుకున్న బాధితుడు.. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కాగా ఆ ఉంగరం తులం 5 మాసాలు ఉన్నట్టు సంగప్ప చెబుతున్నాడు.

నిధులు విడుదల చేయాలని మంత్రికి ఎమ్మెల్యే వినతి

నవతెలంగాణ-పటాన్‌చెరు



మార్కెట్‌యార్డ్‌లో నూతనంగా నిర్మిస్తున్న దుకాణాల సముదాయ పనులకు నిధులను కేటాయించాలని పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి.. వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి విన్నవించారు. పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్మిస్తున్న నూతన దుకాణాల సముదాయం నిర్మాణ పనులకు సంబంధించిన నిధుల అంశంపై చర్చించారు. సోమవారం హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న వ్యవసాయ మార్కెట్ యార్డులో రూ.20 కోట్ల 40 లక్షల వ్యయంతో 168 దుకాణాల సముదాయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించడం జరిగిందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నిధుల కొరత మూలంగా పనులు మధ్యలోనే నిలిపివేయడం జరిగిందని, వెంటనే నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభమయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు త్వరలోనే ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు.

ప్రజల మౌలిక అవసరాలు పట్టించుకోవాలి

- సీపీఐ(ఎం) జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్
- ప్రారంభమైన 'సీపీఐ(ఎం) బస్తీబాట'

నవతెలంగాణ-జహీరాబాద్



ప్రజల మౌలిక అవసరాలను ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవాలని.. వాటి కల్పించడానికి కృషి చేయాలని సీపీఐ(ఎం) జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్ అన్నారు. పట్టణంలో 'సీపీఐ(ఎం) బస్తీబాట' కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. రహ్మత్‌నగం కాలనీ, రహ్మత్‌నగర్ డబల్ బెడ్ రూమ్ కాలనీల్లో మొదటి రోజు ఈ బస్తీబాట కొనసాగింది. అందులో భాగంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ పరిసరాలను పరిశీలించారు. అనంతరం మహిపాల్ మాట్లాడుతూ.. రహ్మత్‌నగర్‌లో రోడ్లు పూర్తిగా దెబ్బతి న్నాయని, డబల్ బెడ్ రూమ్ ఇండ్లల్లో మురికి నీరు నిలుస్తున్నదని.. మంచినీటి సమస్య కూడా తీవ్రంగా ఉన్నదన్నారు. అక్కడ అంగన్వాడీ, రేషన్‌షాప్ సెంటర్స్ అవసరం ఉన్నట్టు ప్రజలు వాపోతున్నారన్నారు. ఇలా అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని.. ఆ ఇబ్బందులను తెలుసుకునేందుకు అధికారులు కాలనీల్లో పర్యటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు సేలీమొద్దీన్, నరేష్, ముత్త బీర్, రాజు, ఫహీం తదితరులున్నారు.

విరూపాక్ష పరిశ్రమ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-పటాన్‌చెరు

పాశమైలారంలోని విరూపాక్ష పరిశ్రమలో శనివారం ప్రమాదం జరిగి ముగ్గురు కార్మికులు గాయపడ్డారని.. కాబట్టి సదరు పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రమాదం జరిగిన ఘటనా స్థలాన్ని సీఐటీయూ బృందం సోమవారం పరిశీలించింది. అనంతరం రాజయ్య మాట్లాడుతూ.. పరిశ్రమ యజమాన్యం నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందన్నారు. కాబట్టి వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే గాయపడిన కార్మికులకు అన్ని రకాల వైద్య సౌకర్యం అందించాలని కోరారు. అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. విరూపాక్ష పరిశ్రమలో ప్రమాదం జరగకుండా తగిన చర్యలు తీసుకోవడంలో యజమన్యం విఫలమైందని యజమాన్యంపై చర్యలు తీసుకోవడంతో పాటు గాయపడిన కార్మికులకు న్యాయం చేయాలని లేని పక్షంలో పరిశ్రమ వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు శాంత కుమార్, జైపాల్, రాజశేఖర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా సోనూసూద్ చారిటీ సభ్యులు



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని గాంధీనగర్‌లో నివసించే రాందాస్ అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందాడు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న సోనూ సూద్ చారిటీ సభ్యుడు వి.ప్రవీణ్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి కుమారుడు విశ్వకు అంత్యక్రియల నిమిత్తం రూ.5,000, అదేవిధంగా మృతుడి కుమార్తె అనారోగ్యానికి గురైందని వైద్య ఖర్చుల నిమిత్తం మరో రూ.5,000సోను సూద్ చారిటీ ద్వారా బాధిత కుటుంబానికి ప్రవీణ్ రెడ్డి అందజేశారు. కష్ట కాలంలో తోడుగా నిలిచిన చారిటీ సభ్యులకు బాధిత కుటుంబం ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ చంద్రయ్య, పాస్టర్ శంకర్, నాయకులు చక్రపాణి, నరసింహ, కుమార్, సత్య, చారిటీ సభ్యులు, బాధిత కుటుంబ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఆదినారాయణ స్వామికి జిల్లా జడ్జి పూజలు



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని కొడకంచి గ్రామంలో కంచి పుణ్యక్షేత్రం స్థాయి మహిమగల ఆలయంగా పిలవబడుతున్న భూదేవి శ్రీదేవి సమేత ఆదినారాయణ స్వామిని సంగారెడ్డి జిల్లా జడ్జి భవాని చంద్ర కుటుంబ సమేతంగా సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహించారు. ఆదినారాయణ స్వామి ఆలయ కమిటీ ఫౌండర్ ట్రస్ట్ చైర్మెన్ అల్లాని రామోజీరావు, కొడకంచి మాజీ సర్పంచులు శెట్టి శివరాజ్, శ్రీశైలం నాయకులు పాతూరి భాస్కర్, ఆలయ అర్చకులు జిల్లా జడ్జి భవాని చంద్రకు పూర్ణకుంభంతో ఆలయ సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీసు సిబ్బంది, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేడమే లక్ష్యం

నవతెలంగాణ-జహీరాబాద్



ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రజలందరికీ బస్సు సౌకర్యాలు కల్పించి.. సురక్షితంగా వారిని గమ్యస్థానాలకు చేర్చడమే తమ ప్రథమ లక్ష్యమని జహీరాబాద్ ఆర్టీసీ డీఎం జాకీర్ హుస్సేన్ అన్నారు. స్థానిక డిపో ఆవరణలో కార్మికులకు సోమవారం నిర్వహించిన క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలోమాట్లాడుతూ.. కార్మికులు వేధింపులకు గురి కాకుండా మానసిక ధైర్యంతో విధులు నిర్వహించాలన్న లక్ష్యంతోనే సంస్థ ఎం.డి సజ్జనార్ ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. దీంతో కార్మికులు ప్రయాణికులతో సోదరభావంతో మెలగడంతో పాటు మానసిక ప్రశాంతతను పొందుతారన్నారు. వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ ప్రవీణ్ కుమార్ ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పోచమ్మ అమ్మవారికి వెండిచీర..

నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్ మున్సిపాల్టీ పరిధిలోని బీరంగూడలో ప్రతీయేట మాదిరిగా సోమవారం పెద్ద ఎత్తున బోనాల మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైస్‌చైర్మెన్ నందరం నరసింహ గౌడ్ కుటుంబ సభ్యులు అమ్మవారికి ప్రత్యేకంగా సుమారు నాలుగు కేజీల వెండింతో చీరను చేయించి బహుకరించారు. ఈ సందర్భంగా వైస్‌చైర్మెన్ నరసింహగౌడ్ మాట్లాడుతూ.. ప్రతీయేడు పెద్ద ఎత్తున బోనాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నద న్నారు. ఈ యేడు కుటుంబ సభ్యులందరం కలిసి అమ్మవారికి ప్రత్యేక అలంకరణ వెండి చీరను అందించడం ఎంతో సంతోషకర మన్నారు. ప్రజలందరూ ఈ బోనాల మహోత్సవాలు జరుపుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతున్నదన్నారు.



మున్సిపల్ కార్మికులకు రెయిన్ కోర్టు, షూస్ అందజేత

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

మున్సిపల్ కార్మికులు వర్షంలో ఇబ్బంది పడొద్దనే ఉద్దేశంతో వారికి రెయిన్ కోర్టులు, సేఫ్టీ జాకెట్స్, గ్లౌజెస్, షూస్ తదితర వస్తువులను మున్సిపల్ చైర్మెన్ ఆనంద్ స్వరూప్ షెట్కర్, వైస్ చైర్మెన్ దారం శంకర్‌లు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికులు వర్షంలో సైతం మురికి కాలువలు శుభ్రం చేయడం, పరిశుభ్రతా చర్యలు చేపడుతారన్నారు. అందుకే వారికి ఎలాంటి ఇబ్బంది రావొద్దని వీటిని పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ అధికారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ కదిరే కృష్ణపై గల కేసును ఎత్తివేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

సుమారు మూడు నెలల క్రితం సుప్రభాతాన్ని తెలుగులో అనువదించి అర్థం చెప్పినందుకు గాను దాన్ని వక్రీకరించి డాక్టర్ కదిరే కృష్ణపై తప్పుడు కేసు పెట్టారని.. వెంటనే కేసును ఎత్తి వేయాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అతిమేల మాణిక్, పి.అశోక్‌లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాటల్లాడుతూ..మనోభావాల పేరిట పరుషపదజాలం భావోద్వేషాలను రెచ్చగొట్టే చర్యలకు పూనుకోవడం సరికాదన్నారు. భావ ప్రకటన స్వేచ్ఛ ఆర్టికల్ 19ని కాలరాసే చర్యలను ప్రతీ ఒక్కరు ఖండించా లన్నారు. కదిరే కృష్ణపై కేసు పెట్టిన చీకోటి ప్రవీణ్ అనే వ్యక్తి మాట్లాడిన పరుషపదాలు ఏ ధర్మం ప్రకారం మాట్లాడాడో చెపాలన్నారు. తక్షణమే కదిరే కృష్ణపై పెట్టిన కేసు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.



జోగిపేట బృందావన్ కాలనీలో బోనాల ఉత్సవాలు

నవతెలంగాణ-జోగిపేట

ఆషాడ బోనాల ఉత్సవాల్లో భాగంగా సోమవారం బృందావన్ కాలనీలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. బృందావన్ కాలనీ అధ్యక్షులు, మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ అల్లే శ్రీకాంత్ ఆధ్వర్యంలో బోనాల పండుగను కాలనీ వాసులు ఘనంగా జరిపారు. ప్రతి యేడు లాగే ఈసారి కూడా బోనాల ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. జోగిపేట ఎస్సై పాండు, 12వ వార్డు కౌన్సిలర్ కోరబోయిన నాగరాజులు ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యే క పూజలు నిర్వహించారు. కాలనీ ఆధ్వర్యంలో ఆయన్ను ఘనంగా శాలువాతో సన్మానించారు. కాలనీ ప్రజలు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం వన భోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.




గ్రామాల్లో ఘనంగా బోనాల పండగ

నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండల పరిధిలోని మాదారం, మంత్రికుంట, కొర్లకుంట పెద్దమ్మ గూడెం, మంగంపేట, నల్తూరు జంగంపేట తదితర గ్రామాల్లో సోమవారం బోనాల పండుగ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజ, బోనాల ఊరేగింపు ,బోనాల సమర్పణ తదితర కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాదారం మాజీ సర్పంచ్ సరిత సురేందర్ గౌడ్, జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కలాలి రాజు గౌడ్, నాయకులు గణేష్, ఆయా గ్రామాల నాయకులు, భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చెట్లతో మూసుకుపోయిన రోడ్లు

- దారి కనిపించకపోవడంతో ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు
- వెంటనే చెట్ల కొమ్మలు తొలగింపజేయాలని స్థానికుల వేడుకోలు



నవతెలంగాణ-కంగ్టి

మండలంలోని తడ్కల్ నుంచి నియోజకవర్గమైన నారాయణఖేడ్ వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపులా చెట్లు, పిచ్చి మొక్కలు పెరిగి రోడ్డు మొత్తం మూసుకుపోయింది. దాంతో దారి కనిపించక వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. దగ్గరికి వచ్చే వరకు ఎదురుగా వచ్చే కనిపించడం లేదని.. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణాలు సాగించాల్సి వస్తోందని వాహనదారులు వాపోతున్నారు. ఇంతటి దుస్థితి ఉన్నప్పటికీ.. అధికారులు కనీస చర్యలు చేపట్టడం లేదని మండిపడుతున్నారు.

రాసోల్, మూర్కుంజల, గనపూర్, బాన్సవాడ, దమర్గిద్దా ఇలా తడ్కల్ నుంచి అనేక గ్రామాల ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగస్తులు, రైతులు, కార్మికులు నిత్యం వేల సంఖ్యలో నియోజకవర్గకేంద్రమైన నారాయణఖేడ్‌కు వెళుంటారు. అయితే తడ్కల్ నుంచి నారాయణఖేడ్ వరకు రోడ్డుకు ఇరువైపులా చెట్లు ఏపుగా పెరిగి.. ఒకదానికొకటి అల్లుకుపోతున్నాయి. తద్వారా రోడ్డు మొత్తం చెట్ల కొమ్మలతో మూసుకుపోయి దారి కనిపించడం లేదు. దాంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు సైతం అవుతున్నా యని.. వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 15 కిలోమీటర్ల మేర ఇదే పరిస్థితి ఉన్నదని వాపోతున్నారు. అంతేకాకుండా మూల మలుపులవద్ద సూచిక బోర్డులు ఉన్నా.. చెట్ల కొమ్మల్లో మూసుకుపోయి కనిపించడం లేదన్నారు. దాంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఈ విషయాన్ని పలుమార్లు అధికార్ల దృష్టికి తీసుకెళ్లినా.. స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా జమిగి చెవురస్తా నుంచి గాంధీనగర్, ఏంపల్లి, కంగ్టి రూట్లో సైతం ఇదేపరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు, నాయకులు స్పందించి చెట్ల కొమ్మలను తొలగించి సూచికబోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

అధికారులు వెంటనే స్పందించాలి



తడ్కల్, నుంచి నారాయణఖేడ్, కంగ్టి, పిట్లం, జమిగి,గాంధీనగర్ రూట్లో సైతం రోడ్లు మొత్తం దెబ్బతిన్నాయి. అంతేకాకుండా రోడ్డుకు ఇరువైపులా చెట్లు పెరిగి ప్రయాణికులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి.. చెట్ల కొమ్మలు తొలగించాలి.

\- జ్ఞానేశ్వర్ కురుమ, మండల బీఆర్ఎస్ యువత అధ్యక్షులు

15 కిలోమీటర్ల మేర దారే కనిపించడం లేదు



తడ్కల్ నుంచి నారాయణఖేడ్ వరకు సుమారు పదిహేను కిలోమీటర్ల వరకు రోడ్డుకు ఇరువైపుల ఉన్న చెట్లు.. అల్లుకొనిపోయి దారే కనిపించడం లేదు. ఎదురుగా వచ్చే వాహనాలేకాదు, మనుసులు సైతం కనబడడం లేదు. మూలమాలుపల వద్ద సూచిక బోర్డులు కూడా లేవు. దాంతో ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు.

\- ముత్యాల సాయిలు, షెడ్యూల్ క్యాస్ట్ సేవక్ సంఘం కంగ్టి మండలాధ్యక్షులు

కనీస వేతనం రూ.26,000 వెంటనే అమలు చేయాలి

సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజయ్య

నవతెలంగాణ-గుమ్మడిదల





బొంతపల్లి పారిశ్రామికవాడలోని పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించడంతో పాటు.. కనీస వేతనం రూ.26,000 వెంటనే అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.రాజయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనివార్య కారణాలవల్ల పరిశ్రమల్లో ప్రమాదాల బారిన పడిన కార్మికులకు వేతనంతో పాటు నష్టపరిహారం చెల్లించాలన్నారు. మండల పరిధిలోని పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు, గుమ్మడిదల ఈఎస్ఐ డిస్పెన్సరీలో ఔట్సోర్సింగ్ కార్మికులుగా పనిచేస్తున్న వారికి ప్రతినెల వేతనాలు చెల్లించాలన్నారు. బొంతపల్లి పంచాయతీ పరిధిలో గ్రాన్యూల్స్ పరిశ్రమ సహకారంతో నిర్మించిన భవనాన్ని డిస్పెన్సరీ కోసం కేటాయించేలా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. న్యూల్యాండ్ పరిశ్రమ సీఐటీయూ జనరల్ సెక్రెటరీ శ్రీధర్ రావు మాట్లాడుతూ.. పారిశ్రామికవాడలో పనిచేస్తున్న కార్మికులకు ఇది అందుబాటులో ఉంటుందని పలువురు కార్మిక సంఘాల నాయకులు కోరుతున్నారని తెలిపారు.

సంక్షేమ బీసీ బి గర్ల్స్ హాస్టల్‌కు నూతన భవనం నిర్మించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

సంక్షేమ బీసీ బి గర్ల్స్ హాస్టల్‌కు నూతన భవనం నిర్మించాలని.. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న భాగ్యవతిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని బీసీ బి హాస్టల్‌ను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో ఉన్న గర్ల్స్ హాస్టల్‌లో విద్యార్థులకు సరైన నాణ్యమైన భోజనం పెట్టడం లేదన్నారు. గుడ్లు, అరటి పండ్లు కూడా ఇవ్వడం లేతన్నారు. కాబట్టి తక్షణమే బీసీ హాస్టల్ వార్డెన్ భాగ్యవతిపై చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులకు కనీసం మంచినీటి సౌకర్యం కూడా లేదని.. విద్యార్థులే బాటిల్స్‌లో నీళ్లు తెచ్చుకునే దుస్థితి నెలకొన్నదన్నారు. న్యూస్ పేపర్ రావడం లేదని.. ఆర్ఓ వాటర్ ప్లాంట్ పనిచేయటం లేదన్నారు. ప్యాకెట్‌మనీ కూడా ఇవ్వడం లేదన్నారు. భవనాలు శిథిలావస్థకు చేరడంతో.. వర్షం కురిసినప్పుడు స్లాబ్ నుంచి నీళ్లు కారుతున్నా యన్నారు. కాబట్టి తక్షణమే నూతన భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు కార్తీక్, స్వప్న, శిరీష్, సంధ్యసింధు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే యూటీఎఫ్ లక్ష్యం

నవతెలంగాణ-జహీరాబాద్



ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా టీఎస్ యూటీఎఫ్ పనిచేస్తున్నదని ఆ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సాయిలు, ఉపాధ్యక్షులు జే. కాశీనాథ్ అన్నారు. పలువురు టీపీటీఎఫ్ నాయకులు సోమ వారం యూటీఎఫ్‌లో చేరిన సందర్భంగా జరిగిన సమావేశానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ అనే నినాదాలతో హక్కులు, బాధ్యతలు రెండు కళ్ళు గా ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలని, ఉపాధ్యాయ సంక్షేమం కోసం ఉమ్మడి ఉద్యమాలు నిర్వహిస్తూ మతోన్మాదానికి వ్యతిరేకంగా ముందుచూపుతో పనిచేస్తున్న యూటీఎఫ్ సంఘంలో సభ్యులుగా చేరడం అభినందనీయమన్నారు. రాబోయే కాలంలో సంఘాన్ని మరింత పటిష్టంగా బలోపేతం చేయడానికి టీం వర్క్ చేస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు. అనంతరం యూటీఎఫ్‌లో చేరిన అమృత్ మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యారంగం బలోపేతం చేయాలని, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని పటిష్టమైన నాయకత్వంతో పనిచేస్తున్న టీఎస్‌యూటీఎఫ్ నిబంధనావళి, పాలసీ నచ్చి అందులో చేరినట్టు చెప్పారు. చేరిన వారిలో వై.అమృత్ ఎంపీయూపీఎస్ పొట్టుపల్లి, ఇమ్మానియేల్ జెడ్పిహెచ్ ఎస్ కుప్పానగర్, ఆర్. పాండు ఎంపీపీఎస్ మచునూర్, జీవన్ కుమార్ జడ్పిహెచ్ఎస్ సత్వార్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ ఉపాధ్యక్షులు ఎం.సువర్ణ జిల్లా కార్యదర్శులు ఏం, శామయ్య ఏ.జగన్మోహన్, ఎండి.సమియోద్దీన్, సిరాజుద్దీన్, ముకు ంద, నాయకులు సిహెచ్. విట్టల్, ప్రశాంత్ కుమార్, డి.విజయ్ కుమార్, యాదయ్య ఏవాన్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ దంపతులకు సన్మానం

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ నియోజకవర్గం బ్రహ్మణ సమాజ సేవా సంస్థ అధ్యక్షులు సురేష్ జోషి ఆధ్వర్యంలో జహీరాబాద్ అధ్యక్షులు రాజకుమార్ దేశపాండే.. డాక్టర్ శేషు పద్మనాభం దంపతులను సోమవారం ఘనంగా సన్మానించారు. సమాజానికి వారు చేస్తున్న సేవలను గుర్తించి ఈ సన్మానం చేసినట్టు సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదరి బాల్చందర్ జోషి, మహిళా అధ్యక్షులు సరితా శేషగిరిరావు, రాఘవేంద్ర కులకర్ణి, మురళి ఐయర్, గాయత్రి ఐయేర్, కవిత జోషి, శ్రీహరి జోషి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గొల్ల కురుమల పసక పండగ



నవతెలంగాణ-రాయికోడ్

మండల పరిధిలోని సింగీతం గ్రామంలో సోమవారం గొల్ల కురుమలు పసక పండగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ పురవీధుల గుండా గొల్ల కురుమలు, మహిళలు బోనాల ఊరేగింపుగా మహాత్మా భోంగొండేశ్వర్, బీరప్ప స్వామి మల్లన్న స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సహపంక్తి భోజనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాడిపంటలు బాగా పండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం ఆందోల్ నియోజకవర్గ అధ్యక్షుడు రాజు కురుమ, మాజీ సర్పంచ్ అంబన్న కురుమ, కురుమ సంఘం పెద్దలు పర్వన్న కురుమ, పాండు కురుమ, శ్రీశైలం కురుమ, సంఘం సభ్యులు పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నేడు రంజోల్ రైతు వేధికకు కలెక్టర్ రాక

నవతెలంగాణ-జహీరాబాద్

రంజోల్ బాబానగర్‌లోని రైతు వేదికలో నేడు(మంగళ వారం) నిర్వహించనున్న మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొననున్నట్టు ఏఈఓ ప్రదీప్ తెలిపారు. మొదటగా మొక్కలు నాటి.. అనంతరం ఆయిల్ ఫాం సాగుపై అవగాహనా కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సోదరులందరూ అధిక సంఖ్యలో పాల్గొని దిగ్విజయం చేయాలని విజ్ఞప్తి చేశారు.



చెరువు సమీప నుంచి చెత్త తొలగింపు

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని గడ్డపోతారం పారిశ్రామికవాడలో గల అయ్యమ్మ చెరువు సమీపంలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని జేసీబీ ట్రాక్టర్ల సాయంతో తొలగించారు. ఇక్కడ చెత్తను డంపింగ్ చేయడంతో చెరువు నీరు కలుషితమవుతందని.. స్థానికులు గ్రామ పంచాయతీ దృష్టికి తీసుకెళ్లారు. దాంతో సంబంధిత అధికారులు స్పందించి.. సోమవారం రోజున చెత్తను తొలగింపజేశారు. దాంతో స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

పాఠశాలల్లో బోనాల సంబురాలు





నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని మల్లన్న బస్తికి చెందిన బొల్లారం పబ్లిక్ స్కూల్లో సోమవారం బోనాల పండుగ ఉత్సవాలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ యువత నాయకుడు ప్రవీణ్ రెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. అనంతరం ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ అనగానే అందరికీ గుర్తుకు వచ్చేది బోనాల పండుగ అని, ఈ పండుగకు చాలా ప్రాముఖ్యత ఉన్నదన్నారు. బోనాలతో ప్రకృతిని పూజించడం మన సాంప్రదాయమన్నారు. సందర్భానుగుణంగా అద్భుత కార్యక్రమాలను రూపకల్పన చేస్తున్న ప్రిన్సిపల్ ప్రభు కుమార్‌ని అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రవీణ్ రెడ్డి దంపతులను పాఠశాల యజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన బోనాల ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు స్థానికులు పాల్గొన్నారు.

ఇంద్రేశంలోని గౌతమి టెక్నో హైస్కూల్‌లో విద్యార్థులతో ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు బోనాలు పండుగ ఆవశ్యకతను వివరిస్తూ బోనాలు పండుగ నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ యు.ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ.. తెలంగాణ అనగానే గుర్తుకు వచ్చేది పండుగ బోనాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లీలావతి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యారంగానికి 20శాతం నిధులు కేటాయించాలి

విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన



నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సంగారెడ్డి జిల్లా విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఐబి అమరవీరుల స్థూపం వద్ద సోమవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వై.అశోక్ కుమార్ మాట్లాడుతూ.. దేశంలోని 36 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు మొత్తం కలిపి చూస్తే తెలంగాణ విద్యారంగంలో 35వ స్థానానికి దిగజారిందన్నారు. 2022 నాటికి 68 మంది ఐదో తరగతి విద్యార్థులు, రెండో తరగతి పుస్తకాన్ని కూడా చదవలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే.. ఇటీవలే రూ.2,91,159 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యకు కేవలం రూ.21,292 కోట్ల నిధులు మాత్రమే కేటాయించడం అత్యంత దారుణమన్నారు. మేనిఫెస్టోలో విద్యకు 15శాతం నిధులు కేటాయిస్తామని చెప్పిన కాంగ్రెస్ నాయకులు.. అధికారం చేపట్టిన తర్వాత బడ్జెట్లో విద్యకు కేవలం 7.3శాతం నిధులు మాత్రమే కేటాయించడం దుర్మార్గమన్నారు. విద్యా భివృద్ధికి 20 శాతం కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్, రాష్ట్ర కౌన్సిలర్లు లక్ష్మయ్య యాదవ్, సంజీ వయ్య, సోమశేఖర్, భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు నాసర్ పటేల్, విజయ్ భాస్కర్, జిల్లా కార్యదర్శి అశోక్ కుమార్, ఆడి ట్ కమిటీ కన్వీనర్ జగన్నాథం, సోషల్ మీడియా కమిటీ సభ్యులు సాయిలు చారీ, కంది ప్రధాన కార్యదర్శి సిద్దేశ్వర్, రాం యకోడ్ ప్రధాన కార్యదర్శి నర్సింలు, నాగేశ్వర్, సాయిలు పీడీ ఎస్‌యూ జిల్లా అధ్యక్షులు సురేష్, కార్యదర్శి సందీప్, ఏఐఐ టిపి రాష్ట్ర కార్యదర్శి మోహినోద్దీన్, ఫోరమ్ ఫర్ బెటర్ సం గారెడ్డి అధ్యక్షుడు శ్రీధర్ మహేంద్ర తదితరులు పాల్గొన్నారు

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE :: AT SANGAREDDY

I.P. No. 10 of 2024

Between:
Mannepally Manna Harshavardhana ...Petitioner

AND

AXIS Bank, Rep. by its Manager & others ...Respondents

To,
HDFC Bank Limited,Rep. by its Branch Manager,Office # Plot No.1, Sy.No.209/1/E,Opp: More Super Market, Manjeera Nagar, Sangareddy Town & District-502001.
(Respondent No.3)

Notice

Take notice that, the petitioner filed the Insolvency Petition against you and other respondents and the same is stands posted to 27-08-2024 at 10.30 a.m., for your appearance before the Hon'ble Senior Civil Judge at Sangareddy, hence you are hereby directed to appear either in person or through an advocate. In default of your appearance on that day the matter will be decided on merits.

//BY ORDER OF THE COURT//
T. Satish Kumar,
Advocate,

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT SANGAREDDY

O.S.No. 89 of 2024

Between:
Mrs. Shahina Begum and Others. ..Plaintiffs.

And

The Tahasildar, Ameenpur Mandal,
All Concerned. Defendants.

To,
All Concerned. Defendant No.2.

Take Notice that the above Plaintiffs herein above have filed the Original Suit No.89 of 2024, on the file of the Hon'ble Senior Civil Judge at Sangareddy,To Declare the Plaintiffs herein the above case as the Legal Heirs and Successors of Deceased Mohammad Anwar Pasha, for the purpose of Legal Heir Status.

The above case is posted on 22-08-2024 for placing objections if any by All Concerned.

Therefore, interested persons/all concerned are hereby directed to appear in person or through counsel on 22-08-2024 at 10:30 a.m. before the Hon'ble Senior Civil Judge, at Sangareddy and may place their objections if any, or the else the case shall be decided on merits and evidence placed on record.

By Court Order.
MD. ABDUL RUB.
Advocate.
District Court at Sangareddy.

IN THE COURT OF THE HON'BE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE, AT: SANGA REDDY

O.S.No.404 of 2024

Between:
Smt Ankireddy Malleshwari, W/o. Sri Raghava Reddy, Aged about 53Yrs, Occ: House hold, R/o.Plot No-134, "Praveen's Luxuria" Patancheru Village & Mandal, Sanga Reddy District-502 319. ...Plaintiff

And

1.Sri A Raghava Reddy, S/o.Sri A Bali Reddy, Aged about: 58 yrs, Occ; Business, R/o.1/45, Thellur Village, Thondur Mandal, Y S R District, A.P.516 401
2.Sri Ankireddy Abhilash Reddy, S/o.Sri A Raghava Reddy, Aged about: 31yrs, Occ; Business, R/o.1/45, Thellur Village, Thondur Mandal,Y S R District, A.P.516 401
3.All Concerned. ...Defendants

To, Defendant No-3
To,
Whom so ever all concerned

Please take notice that the Plaintiffs herein has filed the above suit for declaration of Plaintiffs as legal heir of the deceased AnkireddyVijay Kumar Reddy in respect of the suit schedule property. The above said case is posted **to 13.08.2024 at 10.30 am.** In the above Court, If anybody is having any claim or objection may approach this Hon'ble Court with valid documents, either in person or through an Advocate, failing which the case will be heard and decided on merits in your absence.

//By Order Of the Court//
P.NAGENDRA REDDY
MOOLA MURALI MOHAN,
P.TEJESWAR REDDY
Advocates
Flat No-3, Dharani Sai Shelters, Padmarao Nagar, Secunderabad-500 025.
9848238766

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATIOR AT PATANCHERU, MEDAK DISTRICT.

ARBITRATION CLAIM PETITION No. 143 of 2024

Between:
M/s Sri Sai Swabhiman Chit Fund Pvt. Ltd.,Represented by its Managing Director Sri M.Abhilash Reddy S/o Sudheer Reddy, Aged: 34 Years, R/o Sadashivapet Town& Mandal ...DISPUTANT

AND

Mr. PADMA NAGARAJ & Others

To,
1. MR.PADMA NAGARAJ, S/o. MALLESHAM, Aged: 36 Years. Occ: Employee; R/o.H.No 4-3-37; OLD STREET (PATHA KERI), SADASHIVAPET Town& Mandal, SANGAREDDY District, Cell: 9603550008 ...OPPONENT 1
2. MR. PADMA KRISHNAM RAJ, S/o. MALLESHAM,, Aged 30 Years, Occ: Business, R/o H.No 4-3-37;OLD STREET(PATHA KERI) SADASHIVAPET Town & Mandal,SANGAREDDY District, Cell: 9381822522 ..OPPONENT 2

NOTICE

Take notice that the above disputant filed the above case againest you for recovery of Rs.4,04,500/- againest the opponents The above case is posted to 20-08-2024 at 11.00 am for your appearance if you failed to appear before the said deputy registrar of chits /arbitratior at patancheru, medak district on the above said date and time the matter will be heard and decided as per law

// (Deputy Registrar of Chit/Arbitrator) //
K. N. BHASKER
Advocate
SANGAREDDY

ఈత మొక్కలు నాటిన ఎక్సైజ్ అధికారులు



నవతెలంగాణ-కౌడిపల్లి

వన మహోత్సవంలో భాగంగా సోమవారం మండలంలోని వెల్మకన్న గ్రామంలోని అమ్మకచెరువు కట్టపై ఎక్సైజ్ ఎస్ఐ రాఘవేంద్ర రావు ఆధ్వర్యంలో ఎస్ఐ అజీజ్ అహ్మద్, హెడ్ కానిస్టేబుల్ తిరుమలయ్య సిబ్బంది ప్రణయ్ కుమార్, సాయికిరణ్, అన్నపూర్ణ మాజీ సర్పంచ్ రాజేందర్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, గ్రామ గౌడ సంఘం సభ్యులు కలాలి గంగా గౌడ్, యాదుల్ గౌడ్, సాయి గౌడ్, గ్రామస్తులు ఈత మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాఘవేంద్రరావు మాట్లాడుతూ ఈత మొక్కలను సంరక్షించే బాధ్యత గౌడ కులస్తులతో పాటు గ్రామస్తులపై ఉందన్నారు. ఈతవనాలు లేకపోతే కల్తీకల్లుతో ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందని, స్వచ్ఛమైన ఈత కల్లుతో ప్రజల ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. ఈత వనాలను రక్షించి ప్రజల ప్రాణాలను కాపాడవలసిన బాధ్యత గౌడ కులస్తులపై ఉందన్నారు. అనంతరం కొట్టాల లింగంపల్లి గ్రామాలలో సైతం ఈత వనాలు నాటారు.

విద్యుత్ తీగలకు తగిలి నిప్పంటుకున్న టిప్పర్ లారీ..



నవతెలంగాణ-పెద్దశంకరంపేట

పెద్దశంకరంపేటలోని తిర్మలాపురం శివారులో సోమవారం సాయంత్రం విద్యుత్ తీగలు తగిలి టిప్పర్ లారీకి నిప్పంటుకుంది. ఈ ప్రమాదంలో టిప్పర్ లారీ డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. బీహార్ రాష్ట్రానికి చెందిన దీపక్ అనే వాహన డ్రైవర్ ఏపీకి చెందిన ఓ టిప్పర్ వాహనంలో మొరం తీసుకెళ్లి తిర్మలాపురం శివారులో గల భూమిలో వేస్తుండగా డ్రైవర్ అజాగ్రత్తగా టిప్పర్ బాడీని చూసుకోకుండా పైకి లేపడంతో పైన ఉన్న విద్యుత్ తీగలు లారీకి తగిలాయి. లారీ పైన శబ్దం రావడంతో డ్రైవర్ వెంటనే కిందకు దిగుతుండగా విద్యుదాఘాతానికి గురయ్యాడు. ఈ ఘటనలో డ్రైవర్ దీపక్ స్వల్ప గాయాలతో బయట పడటంతో అతనికి స్థానిక ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందించాడు. ఈ ప్రమాదంలో టిప్పర్ లారీ టైర్లు ఇతర సామగ్రి పూర్తిగా దగ్ధమయ్యాయి.

రుణమాఫీ లబ్ధిదారులకు కొత్త రుణాలు

- లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన పీఏసీఎస్ చైర్మెన్ గోవర్ధన్ రెడ్డి



నవతెలంగాణ-కౌడిపల్లి

రుణమాఫీ లబ్ధిదారులకు కొత్త రుణాల చెక్కులను సోమవారం కౌడిపల్లిలోని మహమ్మద్ నగర్ డీసీసీబీ బ్యాంకులో చైర్మెన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మెన్ చిన్న చిన్నంరెడ్డి, మేనేజర్ ప్రద్యుమ్నరెడ్డి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ డీసీసీబీ బ్యాంకులో 1159 రైతులు పంట రుణాలను పొందారని తెలిపారు. లక్ష లోపు 827 మంది రైతులు పంట రుణాలను తీసుకున్నారని 502 మంది రైతులకు రుణమాఫీ జరిగిందన్నారు. మిగతా 325 రైతులకు వివిధ కారణాలతో రుణమాఫీ కాలేదని వారికి కూడా చివరి వరకు రుణమాఫీ జరిగే అవకాశాలు ఉన్నాయని అన్నారు. రెండో విడత రూ.1.5 లక్షల రుణమాఫీలో 227 మంది రైతులు ఉన్నారన్నారు. చివరి విడతలో రూ.2 లక్షల రుణమాఫీ కోసం105 మంది రైతుల జాబితా ఉందని గోవర్ధన్ రెడ్డి వెల్లడించారు. తమ బ్యాంకులో మొత్తం 1159 మంది రైతులకు 8 కోట్ల 65 లక్షల 98 వేల 340 పంట రుణాలు ఇచ్చారు. తిరిగి పంట రుణాలు కావాలనుకున్న రైతులకు వెంటనే రుణాలు మంజూరు చేస్తున్నామని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ నవీన్, గుప్తా సొసైటీ డైరెక్టర్లు గాదె రాయగిరి, గొల్ల మల్లేశం, చింతల నర్సింలు, పోచయ్య, రమేష్ గుప్తా మల్లేశం, శ్రీనివాస్ రావు రైతులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

- ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

అనారోగ్య సమస్యలతో కార్పొరేట్ ఆస్పత్రుల్లో చికిత్స చేసుకున్న లబ్ధిదారులకు సోమవారం మండల పరిధిలోని కూచన్‌పల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మెదక్ నియోజక వర్గ పరిధిలోని పలు మండలాలకు చెందిన 126 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలు అనారోగ్యానికి గురై ఉన్నత వైద్యం పొందిన సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆసుపత్రి ఖర్చులను అందించామని, భవిష్యత్‌లో సైతం మరింత మందికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మరింత సహాయం చేస్తామని ఎమ్మెల్సీ తెలిపారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో హవేలి ఘనపూర్ మాజీ ఎంపీపీ శేరి నారాయణ రెడ్డి, మాజీ సర్పంచులు మహిపాల్ రెడ్డి, యామి రెడ్డి, మాజీ ఎంపీటీసీ మంగ్య నాయక్, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు సాయ గౌడ్, ఫూల్ సింగ్ రమేష్, ప్రశాంత్ సంతోష్ గౌడ్, రంజిత్ నాయక్, తరుణ్ నాయక్, సుభాష్ నాయక్, గణేష్ బాలేష్, తదితరులు పాల్గొన్నారు.

స్వంత నిధులతో బోరు వేయించిన పీఏసీఎస్ చైర్మెన్



నవతెలంగాణ-నర్సాపూర్

మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో గత కొన్నిరోజులుగా ఏర్పడిన మంచినీటి సమస్య విషయాన్నీ తెలుసుకున్న పీఏసీఎస్ చైర్మెన్, చింతల వెంకట్రాంరెడ్డి తన స్వంత డబ్బులు రూ.60 వేలతో బోరు తవ్వించారు, సోమవారం కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో ఎన్నో రకాలుగా సేవా కార్యక్రమాలను చేపడుతూ, మంచినీటి సమస్యను తన స్వంత డబ్బులతో పరిష్కరిస్తున్న వెంకట్రాంరెడ్డి సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, సుహాసిని రెడ్డి, రవీందర్ రెడ్డి, లక్ష్మీకాంతారావు, చింతల లక్ష్మారెడ్డి, బండారి గంగాధర్, తాటి కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

స్మిత సబర్వాల్ పై చర్యలు తీసుకోవాలి

- మాల మహానాడు మండలాధ్యక్షుడు బండారి చంద్రయ్య



నవతెలంగాణ-నిజాంపేట

తోటి మనుషులైన దివ్యాంగులకు సివిల్ సర్వీసులో రిజర్వేషన్లు అవసరమా అని అవమానించిన ఐఏఎస్ అధికారి స్మిత సబర్వాల్ పై చర్యలు తీసుకోవాలని మాల మహానాడు మండల అధ్యక్షులు బండారి చంద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విమానాయాన, వైద్యరంగంలో ఫిజికల్ ఫిట్నెస్ లేని వారిని తీసుకుంటారాని ప్రశ్నించడం తగదన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో వెలుగు వెలిగి ప్రస్తుతం ప్రభుత్వం ప్రాధాన్య ఇవ్వకపోవడం వల్ల మతిభ్రమించి మాట్లాడడం దారుణమని. తాను సివిల్ సర్వీస్‌కు పనికిరాదని ఆమెను తొలగించాలని డిమాండ్ చేస్తూ లక్షలాది మంది దివ్యాంగులకు భవిష్యత్తులో ఇంకా ఎవరైనా దివ్యాంగులను కానీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్తులను కానీ కించపరిచినట్లు మాట్లాడితే సహించబోమన్నారు.

సీఐ వెంకట రాజు గౌడ్‌ను సన్మానించిన నాయకులు

- గౌడ జన హక్కుల సమితి నాయకులు



నవతెలంగాణ-నార్సింగి

ఇటీవల రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన వెంకట రాజు గౌడ్‌ను గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొండాపురం బాలరాజు గౌడ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా శాంతి పరిరక్షణ కొరకు అందరూ సహకరించాలని సీ.ఐ వెంకట రాజు గౌడ్ కోరగా, తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని బాలరాజు గౌడ్ సీఐ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలరాజు గౌడ్‌తో పాటు సమితి రాష్ట్ర కార్యదర్శి బుచ్చన్నగారి కిషన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నార్సింగి మండల అధ్యక్షుడు రాజేశ్వర్ గౌడ్, నాయకులు యెల్లా గౌడ్, భాస్కర్ గౌడ్ పాల్గొన్నారు.

భవిష్యవాణి వినిపించిన సాయికిరణ్



నవతెలంగాణ-తూప్రాన్: తూప్రాన్ పట్టణంలో వైభవోపేతంగా కొనసాగుతున్న ఉజ్జయిని మహంకాళి జాతరల ఉత్సవంలో భాగంగా సోమవారం రోజున సాయికిరణ్ భవిష్యవాణి వినిపించారు. ఈ ఏడాది మంచి వర్షాలు ఉంటాయని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో సంతృప్తిగా ఉంటారని, పాడి, పశువులన్నీ ఆరోగ్యంగా, ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఉత్సవాలు సంతోషంగా జరుగుతున్నాయని, భవిష్యవాణి వినిపించిన సాయికిరణ్ సంతృప్తి వ్యక్తం చేశారు. మహంకాళి జాతరకు హాజరైన రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రజలు, భక్తులు భవిష్యవాణి విని సంతృప్తిని వ్యక్తం చేశారు. మహంకాళి జాతర కుంభగావు, లింగగావు పట్టిన పోతురాజులు భక్తులను, ప్రజలను అలరించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కౌన్సిలర్లు నారాయణగుప్త, రవీంద్ర గుప్తా, రవీందర్ రెడ్డి, భగవాన్ రెడ్డి, మామిడి వెంకటేశం, నారాయణ గుప్తా, సత్యలింగం, కాంగ్రెస్ నాయకులు నాగరాజు గౌడ్, అనిల్, ఉమర్, భాగ్యరాజ్, చక్రవర్తి, విద్యావేత్త వెంకట్ నారాయణ, మాజీ సర్పంచి శివమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి నిధుల అక్రమాలు బయటపడేనా.!

- నేడు కొల్చారంలో కొనసాగనున్న ప్రజావేదిక
- సామాజిక తనిఖీల్లో రూ. లక్షల నిధులు స్వాహా..
- అందరూ కుమ్మకై పనులు చేయకుండానే బిల్లుల డ్రా చేస్తున్నట్టు ఆరోపణలు
- గతంలో కొందరి ఫీల్డ్ అసిస్టెంట్‌లపై సస్పెన్షన్ వేటు
- నిధుల దుర్వినియోగం పై సమగ్ర విచారణ చేపట్టాలి

నవతెలంగాణ కొల్చారం

వలసలను నివారించి అందరికీ స్థానికంగానే ఉపాధి కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం 2005లో జాతీయ ఉపాధి హామీ పథకానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే అప్పటి నుంచి ఉపాధి ప్రణాళిక ఆధారంగా ఏటా రూ.కోట్ల నిధులను మండలానికి ప్రభుత్వం మంజూరు చేస్తోంది. కాని ఈ పథకంలో అవినీతి, అక్రమాలు మితిమీరి పోతున్నాయి. సామాజిక తనిఖీల్లో తవ్విన కొద్ది అక్రమాలు బయపడుతున్నాయి. కొల్చారం మండల వ్యాప్తంగా 21 గ్రామ పంచాయతీలు ఉండగా పథకంలో భాగంగా దాదాపు 8 వేల జాబ్ కార్డులు, 450 శ్రమశక్తి సంఘాలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. పథకంలో ఉన్న లొసగులను ఆసరాగా చేసుకుంటున్న క్షేత్రస్థాయి సిబ్బంది కొందరు, అధికారులు నిధులను పక్కాదారి పట్టిస్తున్నట్లు ప్రజల ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ పథకం ప్రారంభం అయినప్పటి నుంచి ఇప్పటి వరకు 13 సార్లు సామాజిక తనిఖీలను చేపట్టగా. రూ.లక్షల నిధులు దుర్వినియోగం అయినట్లు గతంలో అధికారుల నివేదికల ద్వారా తెలిసింది. కానీ ఏ ఒక్కరి నుంచి కూడా ఇప్పటి వరకు రికవరీ చేసిన సందర్భాలు లేవు. చట్ట ప్రకారం దుర్వినియోగం అయిన సొమ్మును రికవరీ చేయాల్సి ఉండగా అధికారులు మాత్రం మామూలుగానే తీసుకుంటున్నారు. రాజుల పైస రాళ్లపాలు అన్నట్లుగా ఉపాధి హామీ నిధుల తీరు కనిపిస్తోందని కొందరు విమర్శిస్తున్నారు. మండలంలో ప్రస్తుతం 14వ విడుత సామాజిక తనిఖీ కొనసాగుతోంది. ఇప్పటి వరకు ఆయా గ్రామాల్లో గత తొమ్మిది రోజులుగా ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ బృందాలు పర్యటించి తనిఖీలను పూర్తిచేశారు. ఈ రోజు నిర్వహించే ప్రజావేదిక ద్వారా ఉపాధి హామీలో పథకంలో జరిగిన అవినీతి, అక్రమాలు బయట పడుతాయా లేదా వేచి చూడాలి మరి



సిబ్బంది చెప్పిందే లెక్కా..

ఉపాధి హామీ పథకంలో కిందిస్థాయి సిబ్బంది చెప్పిందే లెక్కాగా మారింది. గ్రామస్థాయిలో పనులను పర్యవేక్షించేందుకు ఫీల్డ్‌అసిస్టెంట్లను నియమించారు. కానీ పథకంలో భారీ మొత్తంలో నిధులు దుర్వినియోగం, వారిని రెగ్యులరైజ్ చేయాలని సమ్మె చేయడంతో వీరిని గత రాష్ట్ర ప్రభుత్వం విధుల నుంచి తొలగించింది. అప్పటి నుంచి పనుల నిర్వహణ, పర్యవేక్షణ భాధ్యతలను గ్రామ పంచాయతీ సర్పంచ్, కార్యదర్శులకు అప్పగించినా, అక్రమాలకు అడ్డుకట్ట పడినట్లు కనిపించ లేదు. పనిభారంతో పంచాయతీ కార్యదర్శులు చేతులెత్తేయడంతో పర్యవేక్షణ కొరవడింది. చేసేదేమీ లేక అప్పట్లో ప్రభుత్వం వారిని యధావిధిగా విధుల్లోకి తీసుకుంది. ఇది ఆసరాగా చేసుకున్న కొందరు ఫీల్డ్ అసిస్టెంట్లు, కొందరు కూలీలు అనారోగ్యంతో బాధపడుతున్న వారిని ఆసరాగా చేసుకుని వారి ఖాతాల్లో డబ్బులు వేసి స్వాహా చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇలా మరెన్నో గ్రామాల్లో చిత్ర విచిత్రాలు జరుగుతున్నా. పథకం అమలులో పకడ్బందీగా చర్యలు చేపట్టడంలో జిల్లా ఉన్నతాధికారులు విఫలమవుతూనే ఉన్నారని పలు విమర్శలు వినిపిస్తున్నాయి.

అందరూ బాధ్యులే..

ఉపాధి పనుల్లో జరుగుతున్న అవినీతి, అక్రమాలకు ఉన్నతాధికారులు కూడా బాధ్యత వహించాలనే వాదనలున్నాయి. పర్యవేక్షించాల్సిన అధికారులు కూడా వాటాల రూపంలో జేబులో వేసుకొని, కిందిస్థాయి సిబ్బందిపై వేటు వేస్తూ తప్పించుకుంటున్నారనే విమర్శలున్నాయి. గతంలో ఫీల్డ్ అసిస్టెంట్లపై సస్పెన్షన్ వేటు వేసి అధికారులు చేతులు దులుపుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మండల స్థాయిలో పనిచేసే ఎంపీడీవో, ఏపీవోలు కూడా బాధ్యత వహించాలనే డిమాండ్‌లు వస్తున్నాయి. కొందరు అధికారులు ఇష్టారాజ్యాంగా బిల్లులు మంజూరు చేస్తూ. అందినకాడికి దండుకోవడం పరిపాటిగా మారడం గమనార్హం.

రైతులను మోసం చేసిన బీజేపీ, బీఆర్ఎస్

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి శ్రీనివాసరావు



నవతెలంగాణ-కౌడిపల్లి

కాంగ్రెస్ గడిచిన ఏడు నెలల పాలనలో ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తూ ప్రజలు మెచ్చే ప్రజాపాలన కొనసాగిస్తుంటే ఓర్వలేక బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు అసత్య ఆరోపణలు చేయాడం తగదని ఆరోపణలు లేకుండా అసత్య ప్రచారాలు చేస్తే చూస్తూ ఊరుకోమని ప్రజా కోర్టులో ఎండగట్టి ప్రజల ముందు దోషిగా ఉంచుతామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లూరి శ్రీనివాసరావు హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రమైన కౌడిపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు గుండు సున్న చేసి మరోసారి తెలంగాణపై కేంద్రం వివక్ష చూపిందని ఆరోపించారు. మోడీ కేవలం ఎన్డీఏ మిత్రపక్షాలకే సముచిత స్థానం ఇస్తుందన్నారు. బడ్జెట్లో తెలంగాణకు నిధులు కేటాయించకున్నా 8 మంది ఎంపీలు బడ్జెట్‌పై నోరు మెదపకపోవడం విడ్డూరమన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజలను ఎంపీలుగా కేంద్రానికి పంపిస్తే మోడీకి కీలు బొమ్మలుగా మారి వత్తాసు పలుకుతున్నారన్నారు. బ్లాక్ మనీ రప్పించి ప్రతి వ్యక్తికి బ్యాంక్ అకౌంట్లో రూ.15 లక్షలు జమ చేస్తానన్న మోడీ మాటలు ఏమయ్యాయని గుర్తు చేశారు. రాష్ట్రంలో అన్ని వర్గాలకు ప్రాధాన్యత కల్పిస్తూ బడ్జెట్ను విడుదల చేస్తే బీఆర్ఎస్ నాయకులు అసెంబ్లీలో పదేపదే ఆరోపణలు చేయడం సరికాదన్నారు. 10 ఏళ్ల పరిపాలించిన బీఆర్ఎస్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని అన్నారు. ప్రజలు రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించి కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెడితే ఎన్నికల ఇచ్చిన హామీల్లో క్రమంగా నెరవేరుస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు, గృహలక్ష్మి రూ.500లకు గ్యాస్ అందిస్తున్నామన్నారు. ఇక రైతు రుణమాఫీ ఏకకాలంలో చేయడం చారిత్రాత్మక కాంగ్రెస్ విజయమన్నారు. పంద్రాగస్టు కల్లా రెండు లక్షల రుణమాఫీ పూర్తవుతుందన్నారు. త్వరలో కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు ఎంపిక ఉంటుందన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో భారీ మెజారిటీతో మెజారిటీ స్థానాలు గెలుపొందుతామని ఆశాభవం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో కాంగ్రెస్ ప్రభుత్వం పై కొందరు అర్హత లేని వారు అసత్య ఆరోపణలు చేస్తున్నారని అలాంటి వారిని విడిచిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ నగర్ పీఏసీఎస్ చైర్మెన్ గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మెన్ చిలుముల చిన్నంరెడ్డి పార్టీ ఉప అధ్యక్షుడు రఘు, సీనియర్ నాయకులు సయ్యద్ పాషా, మొల్ల పాషా, ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వెంకట్ రెడ్డి, అయ్యారి నర్సింలు, సొసైటీ డైరెక్టర్ రాయగిరి, మల్లేశం రాములు, నాయకులు పర్వతాలు, తదితరులు పాల్గొన్నారు.

ఛలో ఢిల్లీ వంగపల్లి దీక్షను విజయవంతం చేయాలి

- ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర కార్యదర్శి గుడ్డి కృష్ణ



నవతెలంగాణ-తూప్రాన్

ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ జంతర్ మంతర్ న్యూఢిల్లీలో 2024 ఆగస్టు 6 తేదీన ఛలో ఢిల్లీ వంగపల్లి దీక్ష అనే దీక్షకు సంబంధించిన కరపత్రాన్ని సోమవారం ఎమ్మార్పీఎస్ టీఎస్ కార్యకర్తలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర కార్యదర్శి గుడ్డి కృష్ణ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమం గత 30 ఏళ్ళ గా తెలుగు నేల మీద ఎంతగా జరుగుతుందో మనందరికీ తెలిసిందే. సామాజిక న్యాయం అంటే సమాన పంపిణీ అనే అంబేద్కర్ సమానత్వ సూత్రానికి అనుగుణంగా ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చేసి అందరికీ సమాన వాటా కల్పించాలనేదే వర్గీకరణ నినాదం. 1999 సంవత్సరంలో వర్గీకరణ సాధించుకొని, 2004లో రద్దు అయిన తర్వాత వర్గీకరణ పార్లమెంటు ద్వారా చేయించుకోవాలని సుప్రీంకోర్టు చేసిన సూచన ఆధారంగా పార్లమెంటులో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని ఉద్యమం చేస్తున్నాము. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జస్టిస్ రామచందర్ కమిషన్ 1977 కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన జస్టిస్ ఉషామెహ్రా కమిషన్ 2007 వర్గీకరణను అనుకూలంగా నివేదికలు ఇచ్చాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 3 సార్లు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఒకసారి మొత్తం 4 సార్లు వర్గీకరణకు అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం ఇచ్చిన విషయం విధితమే. బీజేపీ అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన మాట ఇప్పటివరకు నెరవేరలేదని, బీజేపీ ప్రభుత్వంలో ఉన్న ఇంకా 100 రోజులు పార్టీకి పూర్తి కాలేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం మూడోసారి అధికారంలో ఉన్న వర్గీకరణ పై ఎలాంటి చట్టబద్ధత బిల్లును ప్రవేశ బిల్లును పార్లమెంట్లో పెట్టకపోవడం దళిత జాతిని మోసం చేయడమే అన్నారు. న్యూఢిల్లీ నడివీధుల్లో డప్పు కొట్టి దండోరా వేసి ఎస్సీ వర్గీకరణ డిమాండ్‌ను ఎలుగెత్తి చాటడానికి ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ జంతర్ మంతర్ వద్ద దీక్ష చేపడుతున్నారన్నారు. 2024 ఆగస్టు 6న జంతర్మంతరు వేదికగా దీక్షకు మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలు వర్గీకరణ కోరుకునే శక్తులు, దీక్షలో పాల్గొనాలని, ఉద్యమానికి అండగా నిలుస్తున్న మేధావులు ప్రజాసంఘాలు, పార్టీల పెద్దలు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా నాయకులు బాలసాయి హరిప్రసాద్, జిల్లా కార్యదర్శి చీమల బిక్షపతి, మండల నాయకులు ఎర్రోళ్ల స్వామి, సిద్ధిరాములు, రాకేష్, శేఖర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

అండగా నిలిచిన ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

కష్టకాలంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తకు అండగా ఉంటానని ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని బురుగుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్త మెంగరబోయిన వెంకటేష్ ఇటీవల కాలంలో హార్వెస్టర్ ప్రమాదంలో ఒక కాలు పూర్తిగా కోల్పోవడంతో వెంకటేష్ కాలు శాస్త్ర చికిత్స నిమిత్తం ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి రూ.2 లక్షల చెక్కును ఆర్థిక సహాయం అందించారు. కృత్రిమకాల చికిత్స కోసం తన యొక్క సహా సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా వారి కుటుంబానికి పూర్తిగా అండగా ఉంటానని వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో హవేలి ఘనపూర్ మాజీ ఎంపీపీ శేరి నారాయణ రెడ్డి, మాజీ సర్పంచులు, మైపాల్ రెడ్డి, యామిరెడ్డి, కిషన్ నాయక్, బీఆర్ఎస్ మండల నాయకులు జైపాల్ రెడ్డి, మేకల సాయిలు, శీను నాయక్, సిద్దిరెడ్డి, శ్రీనివాస్, రాజు, మంగ్యా నాయక్, మాజీ వైస్ ఎంపీపీ గోపాల్, పోచయ్య యువ నా యకులు సాప ప్రశాంత్, సూర్య నాయక్ దితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్‌లోనే ప్రసవం.. తల్లీ బిడ్డా క్షేమం



నవతెలంగాణ-నార్సింగి: అంబులెన్స్‌లోనే మహిళాకు ప్రసవం, తల్లీ బిడ్డలు క్షేమం మండల పరిధి గ్రామమైన జప్తి శివునూర్‌కు చెందిన పృద్వీరాజ్ భార్య రజనీకి సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు పురిటి నొప్పులు రాగా ఆసుపత్రికి తరలించడానికి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. రజనీకి అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో నొప్పులు ఎక్కువ కావడంతో ఈఎంటీ మాన్య డెలివరీ చేసి కాన్పు నిర్వహించగా ఆడ పిల్ల జన్మించింది. తల్లీ బిడ్డలు ఇద్దరు క్షేమంగా ఉన్నట్టు, కాన్పు అనంతరం బాలింతకు రామాయంపేట ప్రాంతీయ ఆసుపత్రిలో చేర్పినట్లు మాన్య తెలిపారు.

శాంతి భద్రతల పరిరక్షణలో విజుబుల్ పోలిసింగ్ కీలకం

- విజుబుల్ పోలిసింగ్ ద్వారా ప్రజలకు సేవలు అందించాలి
- సిబ్బంది తరచు గ్రామాలలో పర్యటిస్తూ ప్రజల్లో భద్రత భావాన్ని పెంపొందించాలి
- ప్రజలకు అన్ని విధాల రక్షణ, భద్రత కల్పించాలి
- జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్, కొల్చారం



జిల్లాలలో శాంతి పద్దతి పరిరక్షణలో భాగంగా విజిబుల్ పోలీసింగ్ కీలకమని దీనీ ద్వారా ప్రజలకు సేవలు అందించాలని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని హవేలి ఘనపూర్ పోలీస్ స్టేషన్, కొల్చారం పోలిస్టేషనులను తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అక్కడి పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులను సంబంధిత ఏఎస్ఐ సమీద్దీన్, కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ ఎస్పీ వివరించారు. ఈ తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ అధికారులకు పలు సూచనలు చేస్తూ నేరాలను నియంత్రించడంతో పాటు, శాంతి భద్రతలపై ప్రజలకు నమ్మకం కలగాలంటే విజుబుల్ పోలీసింగ్‌తోనే సాధ్యపడుతుందని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా విజుబుల్ పోలీసింగ్ కీలకం అని, విజుబుల్ పోలీసింగ్‌లో భాగంగా విలేజ్ పోలీస్ అధికారులు, పెట్రో కార్, బ్లూ కోల్ట్ సిబ్బంది తరచు గ్రామాలను పర్యటిస్తూ ప్రజల్లో భద్రత భావాన్ని పెంపొందించాలన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించే సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. పిదప పోలీస్ స్టేషన్ పరిసరాలు, సీసీ కెమెరాలు, సిబ్బంది పని తీరును పరిశీలించడంతో పాటు పెండింగ్లో తీవ్రమైన నేరాల సీడీ ఫైల్స్, స్థిరాస్థి చోరీలు, ఐటీ కేసుల ప్రస్తుత స్థితిగతులపై రికార్డులను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదిదారులతో మర్యాదపుర్వకంగా వుంటూ వారి యొక్క సమస్యలను ఓపికతో విని వాటిని పరిష్కరించాలని, ప్రజలకు మంచి సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజల మధ్యే ఉంటూ పోలీసు స్టేషన్‌లో పని చేస్తున్న పోలీసుల పాత్రే కీలకంగా ఉంటుందని తెలిపారు. సిబ్బంది పోలీసు స్టేషన్‌లోని ప్రతి గ్రామం గురించి అవగాహన కల్గివుండాలని, ప్రజలతో మమేకమై, ప్రజలకు మరింత చేరువ అవడానికి కమ్యూనిటీ పోలీసింగ్ ఫ్రెండ్లీ పోలిసింగ్ విధానన్ని అమలు పరచాలని, ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని పోలీసులకు సూచించారు. నేర దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కేసుల దర్యాప్తులలో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ పద్ధతులను పాటించాలని అన్నారు. పోలిస్ స్టేషన్ పరిధిలో గస్తీ వాహనాలను నిరంతరం గస్తీలో తిప్పాలని, బీట్లు, పెట్రోలింగ్ సక్రమంగా నిర్వహించాలని అన్నారు. స్టేషన్ రికార్డులను, పరిసరాలను, శుభ్రంగా ఉంచాలని తెలిపారు. జిల్లాలో పటిష్టమైన పోలీసు వ్యవస్థ ఉంటుందని, ప్రజలకు అన్ని విధాల రక్షణ, భద్రత ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి, సంబందిత పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ సమీవుద్దీన్, సింబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం

- జిల్లా ఎస్పి ఉదయ్ కుమార్ రెడ్డి




నవతెలంగాణ-హవేలిఘనపూర్

ప్రజల సమస్యల కోసం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి.ఉదయ్ కుమార్ రెడ్డి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సింది గా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదు దారుల నుంచి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ల యొక్క ఎస్ఐ, సీఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పి.ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలిపారు.

ఘనంగా బోనాల పండగ

- ఆకట్టుకున్న గొర్రె పొట్టేళ్ల బండి ఊరేగింపు
- ఆటపాటలతో ప్రజలను ఉత్తేజపరిచిన కళాకారులు



నవతెలంగాణ-నర్సాపూర్

ఉత్సవాల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మెన్ అశోక్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఆషాడ మాస బోనాల ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు సోమవారం నర్సాపూర్‌లో బోనాల పండగ అంగరంగ వైభవంగా చేశారు. ఈ బోనాల ఉత్సవాలు భాగంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గొర్రె పొట్టేళ్ల బండి పోతరాజుల విన్యాసాల మధ్య డిజె సౌండ్, బ్యాండ్ మేళాల మధ్య ఊరేగించాగ అందరినీ ఆకట్టుకుంది. అదేవిధంగా ఎడ్ల బండ్ల ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పట్టణానికి చెందిన మహిళలు బోనాలను శివసతుల ఆటపాటల మధ్య ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. ఈ ఉత్సవాలకు మున్సిపల్ చైర్మెన్ అశోక్ గౌడ్, కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నాయకులు సువాసిని రెడ్డి, కరుణాకర్ రెడ్డి వెంకట్ రామ్ రెడ్డి మల్లేశం, అంజనేయులు గౌడ్, పీఏసీఎస్ చైర్మెన్ రాజు యాదవ్, ఎద్దు మల్లేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్, యాదవ సంఘం నాయకులు ఎద్దు రమేష్ యాదవ్, మాచులూరి సురేష్, లక్ష్మణ్, శ్రావణ్, తదితరులు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఉత్సవాల్లో కళాకారులు ఆటపాటలతో అందరిని ఉత్తేజపరిచారు.

ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ

నవతెలంగాణ-తూప్రాన్

ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ తూప్రాన్ పట్టణంలో 2వ రోజు కొనసాగుతున్న ఉజ్జయిని మహంకాళి జాతరలో భాగంగా ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం, సోమవారం పులిహోర భక్తులకు వడ్డించారు. గత 18 ఏళ్ల నుంచి మహంకాళి జాతరలో పులిహోర వడ్డిస్తున్నట్లుగా తెలిపారు.



ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

డ్రైవర్లు అప్రమత్తంగా వ్యవహరించాలి

గజ్వేల్ ఎస్ఐ యాదగిరి రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్




డ్రైవర్‌కు అనునిత్యం అప్రమత్తంగా ఉండి బస్సులు నడిపినప్పుడే ప్రయాణికులు సురక్షితంగా గమ్యం చేరుతారని గజ్వేల్ ఎస్ఐ యాదగిరి రెడ్డి అన్నారు. సోమవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపోలో ప్రమాద రహిత వారోత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రమాద రహిత వారోత్సవాల ముగ్గింపు సభలో భాగస్వామ్యం కావడం సంతోషకరమన్నారు. డ్రైవర్లు విధులు నిర్వర్తించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. బస్ స్టాప్ వద్ద బస్సు ఆపేటప్పుడు రోడ్డు మధ్యలో ఆపకుండా పాదచార్లను చూసుకుంటూ ఎదుటి వాహనాలను గమనిస్తూ అపాలన్నారు. రోడ్డు ఎడమవైపుకు ఆపాలని తద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చని డ్రైవర్లకు సూచనలు ఇచ్చారు. డిపోలో ప్రమాదాలు జరగకుండా నడుపుతున్న ఉత్తమ డ్రైవర్ .రాములు,.మాసూద్ మీరా, నర్సిములు ప్రశంసపత్రాలతో సత్కరించమన్నారు. బెస్ట్ ఆయిల్ సేఫ్ డ్రైవర్. కిష్టయ్య లకు క్యాష్ అవార్డు తో సత్కరించారన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ పవన్, అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ బాబు నాయక్, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ జమీల్, డ్రైవర్లు, డిపో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పట్ట పగలు వెలుగుతున్న వీధి దీపాలు

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల మున్సిపాలిటీ ఏడవ వార్డులోని మైసమ్మ వీధిలో గత నాలుగు రోజుల నుంచి పగలు, రాత్రి తేడా లేకుండా వీధి దీపాలు 24 గంటలు వెలుగుతూనే ఉన్నాయి. పట్ట పగలు వెలుగుతున్న వీధి దీపాలను పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. పగలు దీపాలు వెలుగుతున్నా మున్సిపల్ సిబ్బంది పట్టించుకోక పోవడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ ఆదా చేయాల్సింది పోయి అనవసరంగా పట్ట పగలు వెలిగిస్తున్నారని, ఇప్పటికైనా మున్సిపల్ సిబ్బంది స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కార్మికులు ఛలో హైదరాబాద్‌కు తరలి రావాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికై జూలై 30న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ పిలుపునిచ్చారు. సోమవారం హుస్నాబాద్‌లో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ హుస్నాబాద్ ఉమ్మడి మండలం సమావేశం సమ్మయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రవికుమార్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు కావస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందిందని ఆరోపించారు. ఎన్నికల మేనిఫెస్టోలో గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేస్తామని మల్టీపర్పస్ విధానం రద్దు చేస్తామని పొందు



మరిచిపోయారన్నారు. పెరిగిన ధరలతో కార్మికులు చాలీచాలని జీవితాలు గడపాల్సి వస్తుందని అన్నారు. ప్రతి కార్మికుడికి నెలకు రూ.26 వేల వేతనాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య పనుల్లో ఉన్నప్పుడు ప్రమాదాలు జరిగితే ప్రమాద బీమా సౌకర్యం రూ.10 లక్షల ఇవ్వాలన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు పంచాయతీ బడ్జెట్ నుంచి ఇన్సూరెన్స్ చేయించాలని డిమాండ్



చేశారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, గుర్తింపు కార్డులు తదితర డిమాండ్ల సాధన కోసం తలపెట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు సంపత్, మహేందర్, సదానందం, శ్రీనివాస్, సమ్మయ్య, అజయ్, వెంకటయ్య, కుమార్, శ్రీకాంత్, శ్రీనివాస్, సారయ్య, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

విశ్వవ్యాప్తంగా ఖ్యాతిగాంచిన కవి డాక్టర్ సి.నారాయణరెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట



సామాన్య కుటుంబంలో జన్మించి, అనేక ప్రక్రియలలో రచనలు చేసి, విశ్వవ్యాప్తంగా ఖ్యాతి గడించిన కవి డాక్టర్ సి.నారాయణరెడ్డి అని జాతీయ సాహిత్య అధ్యక్షుడు ఎన్నవెల్లి రాజమౌళి అన్నారు. సోమవారం సిద్దిపేటలో జరిగిన కార్యక్రమంలో సి.నారాయణ రెడ్డి జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి, మాట్లాడుతూ డాక్టర్ సి.నారాయణరెడ్డి అనేక మంది యువకవులను ప్రోత్సహించారని అన్నారు. బాలసాహితీవేత్త ఉండ్రాళ్ళ రాజేశం మాట్లాడుతూ తెలంగాణ సాహితీ సౌరభాలను విరబూయించిన సినారె సాహిత్యం అజరామరం అని అన్నారు. జ్ఞానపీఠ అవార్డుతో పాటుగా అనేక అవార్డులు, తెలంగాణ సాహిత్యానికి పేరు తెచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కవులు వర్కోలు లక్ష్మయ్య, సింగీతం నరసింహారావు, బస్వ రాజ్ కుమార్, కోణం పర్శరాములు, గంగాపురం శ్రీనివాస్, మిట్టపల్లి పరశురాములు, యాడవరం చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నర్సారెడ్డితోనే గజ్వేల్ అభివృద్ధి

-యూత్ కాంగ్రెస్ గజ్వేల్ నేత గాడి పల్లి అనూఫ్


నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి తోనే గజ్వేల్ అభివృద్ధి జరుగుతుందని యూత్ కాంగ్రెస్ గజ్వేల్ నాయకులు గాడి పల్లి అనూఫ్ అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సంక్షేమ ఫలాలు ప్రజలకు కాంగ్రెస్తోనే అందించడం సాధ్యమవుతుందని, గజ్వేల్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆగస్టు చివర్లోగా ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి మొదటి దశగా రూ.లక్ష రైతు రుణమాఫీ చేసి మాట నిలబెట్టుకున్నారని తెలిపారు. మరో రెండు విడతల్లో రైతు రుణమాఫీ రెండు లక్షల మాఫీ అవుతుందని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఎంతో లాభం ఉందని పేర్కొన్నారు. రూ.500 గ్యాస్ పంపిణీ జరుగుతుందని అదేవిధంగా 200 యూనిట్ల విద్యుత్ ప్రతి ఒక్కరికి అందుతుందని చెప్పారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి నాయకత్వంలో రానున్న కాలంలో గజ్వేల్ నియోజకవర్గంతో పాటు గజ్వేల్ ప్రజ్ఞాపూర్, తూప్రాన్ మున్సిపాలిటీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. అభివృద్ధికి ప్రతిపక్షాలు సహకరించాలని కోరారు. గజ్వేల్ అభివృద్ధి విషయంలో ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి తీసుకపోయినట్టు అన్నారు. మిగిలిన అభివృద్ధి పనులు దశలవారీగా పూర్తయ్యే అవకాశం ఉందని చెప్పారు. ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విజయవంతం అవుతుందని పేర్కొన్నారు.

వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు కల్పించాలి

నవ తెలంగాణ - సిద్దిపేట



జీవో నెంబర్ 81, 85 ప్రకారం 61 ఏళ్లు నిండిన వీఆర్ఏల 3797 మంది వారసులకు ఉద్యోగాలు కల్పించాలని వారసత్వ వీఆర్ఏల సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు రాజలింగం ప్రభుత్వాన్ని కోరారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్లో వారసత్వ వీఆర్ఏల సంఘం జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 61 ఏళ్లు నిండిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాల నియామకానికి సంబంధించి చర్చించారు. అనంతరం ప్రభుత్వం వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఫ్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమకు ఉద్యోగాలు కల్పిస్తామని మాట ఇచ్చి ఏడాది గడుస్తున్న ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టలేదని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తమకు ఉద్యోగాలు కల్పించి తమ బతుకులలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో వీఆర్ఏలు మరాటి వెంకటస్వామి, సత్యం, మహేష్, అసిఫ్, సంతోష్ కుమార్, తిక్కన బాలరాజు, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

- జిల్లా అధ్యక్షుడు దొమ్మాటి రవీందర్


నవ తెలంగాణ-మద్దూరు



ప్రభుత్వం రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు దొమ్మాటి రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని వంగపల్లి రేషన్ డీలర్ చాట్ల జయరావు, అకాల మరణం చెందడంతో అతని కుటుంబాన్ని సోమవారం పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రేషన్ డీలర్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలను వెంటనే ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రేషన్ డీలర్లకు ఆరోగ్య భద్రత, ఆరోగ్య కార్డులను, బీమా సౌకర్యాలను కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణులపల్లి చంద్రం, మద్దూరు రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు కరీముద్దీన్, చేర్యాల మండల అధ్యక్షుడు జిల్లా గౌరవ సలహాదారుడు సంజీవరెడ్డి, మీడియా ప్రతినిధి నవజీవన్, జిల్లా కోశాధికారి రాజన్న, దూల్మిట్ట మండల అధ్యక్ష కార్యదర్శులు రమేష్, శ్రీనివాస్, డీలర్లు అంజన్న, భూపతిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, రాములు, యాదయ్య, ఉపేందర్, బాలకృష్ణ, సిద్దులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐని కలిసిన నాయకులు


నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట మండలానికి నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన విజయ భాస్కర్‌ను సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, కాశబోయిన ఎల్లయ్య, ఎండి అక్బర్ బాషా, చింతల మల్లారెడ్డి, అలాగే అంతకపేట కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు కాశ బోయిన రవి, బోడమళ్ళ సంపత్, మర్యాదపూర్వకంగా కలిశారు.

దేవులపల్లి రాజారాంను సన్మానించిన మాజీ ఎఫ్డీసీ

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పద్మశాలి సంఘ అధ్యక్షులు దేవులపల్లి రాజారాంని ఎఫ్డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి సన్మానించారు. సోమవారం గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో ఇటీవల ఎన్నికైన దేవులపల్లి రాజారాంను శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పద్మశాలిల అభ్యున్నతి పై శ్రమించాలన్నారు. వారికి రావలసిన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం నుంచి లబ్ధి పొందేలా కృషి చేయాలన్నారు. పద్మశాలీలలో పేదవారిని గుర్తించి ప్రభుత్వం చేయగలిగాను సహాయ సహకారాలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఎన్.సి రాజమౌళి, వైస్ చైర్మెన్ జక్కియోద్దీన్, మున్సిపల్ కౌన్సిలర్లు బొగ్గుల చందు, తలకోకుల భాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్, దుంబాల లక్ష్మి కిషన్ రెడ్డి, గంగిశెట్టి చందన రవి, పట్టణ అధ్యక్షులు నవాజ్ మీరా, పార్టీ నాయకులు గడియారం స్వామి చారి, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ

నవతెలంగాణ-మద్దూరు



మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో బోనాల పండుగను పురస్కరించుకొని. ఎస్ఓ స్వప్న ఆధ్వర్యంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు బెల్లంతో అన్నం వండి బోనం చేశారు. విద్యార్థులు పోతరాజు వేషధారణలతో ఆకర్షించారు. అనంతరం నృత్య ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో శ్రీగంధం మొక్కలు

- అటవీ కళశాల కేర్స్ సొసైటి ద్వారా పెంపకం
- డా. మిలకురి చిరంజీవ రెడ్డి

నవతెలంగాణ-ములుగు



సిద్దిపేట జిల్లా ములుగులోని ఫారెస్ట్ కాలేజీ అండ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో సెంటర్ ఫర్ అగ్రోఫారెస్ట్రీ రీసెర్చ్ అండ్ ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్ (కేర్స్) సొసైటి 1.75 లక్షల నాణ్యమైన శ్రీగంధపు మొక్కలను నర్సరీలో పెంచుతున్నామని కేర్స్ సొసైటి జనరల్ సెక్రెటరీ, సహాయ ఆచార్యులు డా. మిలకురి చిరంజీవ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం సుమారు పది నెలల వయస్సున్న ఈ మొక్కలు రైతులకు విక్రయానికి అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ విలువైన మొక్కలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా, తోటల పెంపకం, ఆగ్రోఫారెస్ట్రీని అభ్యసిస్తున్న రైతుల ప్రయత్నాలకు ఇన్స్టిట్యూట్ మద్దతు ఇస్తుందని తెలిపారు. ఇది ఇంకా పర్యావరణ పరిరక్షణకు, గంధపు చెక్క పరిశ్రమ వృద్ధికి సహకారం అందిస్తుందిని వివరించారు. శ్రీ గంధం హార్ట్వుడ్ యొక్క ప్రస్తుత ధర కిలో, గ్రాముకు సగటున రూ.6 వేలు. ఒక్క ఎకరానికి సగటున 5 వేల కిలోల దిగుబడి అంచనాతో, 15-20 ఏళ్ల తర్వాత, దాదాపు రూ.3 కోట్ల ఆదాయాన్ని పొందగలరు అని తెలిపారు. గంధానికి ప్రపంచవ్యాప్తంగా విపరీతమైన డిమాండ్ ఉందిని, పరిమళ ద్రవ్యాలు, సౌందర్య సాధనాలు, ఫార్మాస్యూటికల్ పరిశ్రమలలో ఉపవయోగిస్తున్నారు. శ్రీగంధపు మొక్కలు, సాగు సూచనలకు, తోటల పెంపకంలో మెళుకువలు కోసం అటవీ కళాశాల, పరిశోధన సంస్థలో కేర్స్ సొసైటి జనరల్ సెక్రెటరీ, సహాయ ఆచార్యులు డా.మిలకురి చిరంజీవ రెడ్డి, ఫోన్ నెంబర్ 7330969580 ద్వారా సంప్రదించవచ్చుని తెలిపారు.

మద్దూరు పోలీస్ స్టేషన్ అంటే ఆసక్తి చూపని ఎస్ఐలు

- ఎస్ఐ బదిలీ అయితే నెలల తరబడి కుర్చీ ఖాళీ ఉండాల్సిందే..
- మద్దూరు, దూల్మిట్ట రెండు మండలాలకు ఒకే పోలీస్ స్టేషన్
- ఎస్ఐని నియమించడంలో అధికారులు విఫలం
- వెంటనే నియమించాలని కోరుతున్న ప్రజలు



నవతెలంగాణ-మద్దూరు

సిద్దిపేట జిల్లాకు మారుమూల ప్రాంతమైన మద్దూరు, దూల్మిట్ట రెండు మండలాలకు ఒకే పోలీస్ స్టేషన్ ఉంది. పోలీస్ స్టేషన్‌కు ఎస్ఐగా రావాలంటే ఎవరు ఆసక్తి చూపడం లేదని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇక్కడ ఎస్ఐగా పనిచేసే బదిలీపై వెళ్తే కొత్త ఎస్ఐ రావడానికి నెలలు కావాల్సిందే. మద్దూరు పోలీస్ స్టేషన్‌కు ఎస్ఐని నియమించడంలో పోలీస్ ఉన్నదా అధికారులు విఫలమయ్యారని ప్రజలు ఆరోపిస్తున్నారు. మద్దూరు మండలంలో దినదినం చోరీలు, గంజాయి, వ్యాపారం జోరువ సాగుతున్నాయి. శాంతి భద్రతలకు విఘాతం కలుగుతున్న పోలీసు ఉన్నతాధికారులు ఎస్ఐని నియమించకపోవడం శోచనీయం అని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎస్ఐ లేకపోవడంతో దొంగలు చోరీలకు పాల్పడుతున్నారని. గంజాయి వ్యాపారంతో యువత చెడు మార్గంలోకి వెళ్తున్నారని. చోరీలను గంజాయిని అరికట్టడంలో ఉన్న సిబ్బంది చేతులు ఎత్తేస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదారులు పోలీస్ స్టేషన్‌కు రావాలంటే జంకుతున్నారు. పోలీసుల పేరుతో ఫిర్యాదారుల నుంచి అక్రమార్కులు ఇదే అదును చేసుకొని అక్రమ వ్యాపారాలు సైతం చేస్తున్నారని జోరుగా గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి సిద్దిపేట జిల్లాకు మారుమూల ప్రాంతంగా ఉన్న మద్దూరు పోలీస్ స్టేషన్‌కు ఎస్ఐని నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

మద్దూరు పోలీస్ స్టేషన్‌కు ఎస్ఐని నియమించాలి

- ఆలేటి యాదగిరి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి



శాంతిభద్రతల పరిరక్షణకు పాటుపడే పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐని నియమించాలని. శాంతి భద్రతలను కాపాడాలని. గ్రామాలలో రోజురోజుకు చోరీలు ఎక్కువగా జరుగుతున్నాయని గంజాయికి యువత బానిసలుగా మారుతున్నారని. యువతకు అవగాహన కల్పించడంలో పోలీసులు విఫలమయ్యారన్నారు. ఎస్ఐ లేకపోవడంతో పోలీస్ స్టేషన్‌కు వెళ్లే ఫిర్యాదారుల నుంచి అక్రమ వ్యాపారులు జోరుగా వ్యాపారాలు జోరుగా సాగుతున్నాయన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి వెంటనే మద్దూరు పోలీస్ స్టేషన్‌కు ఎస్ఐని నియమించి శాంతి భద్రతలను కాపాడాలని కోరారు.

నీళ్లు ఇవ్వకపోతే రోడెక్తాం

- ఆగస్టులో రహదారుల దిగ్బంధం
- ఎఫ్డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



ప్రాజెక్టుల నుంచి రైతులకు నీళ్లు ఇవ్వకపోతే రోడ్ ఎక్కుతామని ఎఫ్డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రాజెక్టుల కింద రైతులు సాగు చేస్తున్న పంటలకు ముఖ్యంగా వరికి నీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రెండు నెలల వర్షాకాలం పోయిందని వర్షాలు కురువక వర్షాకాలం పోయిందని వర్షాలు కురువకపోవడంతో రైతులు చాలావరకు నాట్లు వేయలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొండపోచమ్మ ప్రాజెక్టులో మూడు టీఎంసీల నీరు ఉన్నాయని, మల్లన్న సాగర్‌లో 5 టీఎంసీల నీరు ఉందని వీటిని సంగారెడ్డి, రామయంపేట్, గజ్వేల్, జగదేవ్పూర్ తదితర మండలాలకు కాల్వలకు నీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతు సంక్షేమంలో నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. ప్రాజెక్టుల నుంచి నీరు ఇవ్వకపోతే ఆగస్టులో రాజీవ్ రహదారిపై రాస్తారోకో నిర్వహిస్తామన్నారు. మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు నాయకత్వంలో ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రధాన రోడ్లను దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి, జిల్లాకు చెందిన మంత్రులు ఇన్చార్జి మంత్రులు స్పందించి రైతులకు సాగునీరు అందించాలని కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని విమర్శించారు. మూడు నెలల పెన్షన్ పేదలకు అందజేయాలని ఇందులో కేవలం ఈనెల సంబంధించిన పెన్షన్ మాత్రం పంపించేసినట్లు చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మాజీ సీఎం కేసీఆర్ రైతు సంక్షేమానికి ఎంతో కృషి చేశారని అన్ని కాలాల్లో రైతులకు ప్రాజెక్ట్ నీళ్లు అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ చైర్మెన్ ఎన్సి రాజమౌళి గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్, గజ్వేల్ జెడ్పీటీసీ పంగా మల్లేశం, గజ్వేల్ వైస్ చైర్మెన్ జక్కియోద్దీన్, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, గజ్వేల్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ వుడెం కృష్ణారెడ్డి, ఉమర్, తదితరులున్నారు.

గ్రామాల అభివృద్ధికి నిధులు విడుదల చేయాలి

నవతెలంగాణ-గజ్వేల్



గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలని గజ్వేల్ నియోజకవర్గ బీజేపీ నాయకులు సురేష్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్లో గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించలేదని విమర్శించారు. గత ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధిపై దృష్టి పెట్టని ప్రభుత్వం అదే దారిలో కాంగ్రెస్ వెళ్తుందని బీజేపీ నాయకులు సురేష్ చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తమ నిధులే అని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. గ్రామాల అభివృద్ధికి మోడీ ప్రభుత్వం రూ.కోట్లాది నిధులను మంజూరు చేస్తుందని అనేక పథకాల ద్వారా గ్రామీణ ప్రాంతంలో నిధులు వస్తున్న అప్పుడు బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ తమ నిధులను చెప్పుకోవడం ఎంతవరకు సమంజసం అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలకతీతంగా గ్రామాల అభివృద్ధి జరగాలని కోరారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ ప్రభుత్వ దవాఖాన వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అల్పాహార పంపిణీ సోమవారం 29వ రోజుకు చేరుకుంది. రీజియన్ చైర్మెన్ గోలి సంతోష్ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో ప్రతి రోజూ ఉదయం ప్రభుత్వ దవాఖాన వద్ద అల్పాహారం పంపిణీ చేశామన్నారు. సింగర్ శర్వాణి పుట్టిన రోజు సందర్భంగా అల్పాహారంతో పాటు బ్రెడ్, అరటి పండ్లు పంపిణీ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు మల్లేశం గౌడ్, లయన్ రాం ఫనిదర్ రావు, లయన్ గుడాల రాధాకృష్ణ, లయన్ పరమేశ్వర చారి,లయన్ దొంతుల సత్యనారాయణ, లయన్ సామ శ్రీధర్, ప్రముఖ రచయిత విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

త్రిబుల్ ఆర్ చుట్టూ ఐటీ ఫార్మా

- భూములు కోల్పోయే వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు

నవతెలంగాణ-గజ్వేల్



రీజనల్ రింగ్ రోడ్డు పనులు ప్రారంభం కాకముందే రింగ్ రోడ్డు చుట్టూ పారిశ్రామిక సిటీని నిర్మించాలని ప్రణాళికలు సిద్ధం చేసుకుంటుంది. త్రిబుల్ ఆర్ రోడ్డులో కోల్పోతున్న వారి కోసం ఐటీ, ఫార్మా, పారిశ్రామిక సిటీ ఏర్పాటు చేసి స్థానికులకు ఉపాధి కల్పించాలని సంకల్పంతో ముందుగానే ప్రతిపాదనలు, ప్రణాళికలు, సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతుంది. త్రిబుల్ ఆర్‌లో భూములు కోల్పోతున్న ఉమ్మడి మెదక్ జిల్లాలో గజ్వేల్, వర్గల్, తూప్రాన్, నర్సాపూర్, మర్కుక్, జగదేపూర్, రాయపోల్ తదితర మండలాల్లో పెద్ద ఎత్తున భూములు కోల్పోతున్న రైతు కుటుంబాలను ఐటీ పార్క్, పారిశ్రామిక ప్రాంతం నిర్మాణం చేపట్టి ఆ కుటుంబాల్లో విద్యా పరిస్థితులు అనుకూలంగా ఉపాధి కల్పించాలని భావిస్తుంది. గత ప్రభుత్వం మాదిరిగా భూములు తీసుకొని నిర్వాసితులను రోడ్డుకు వదల వద్దని సీఎం రేవంత్ రెడ్డి సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు. గజ్వేల్, జగదేపూర్, తూప్రాన్, నర్సాపూర్, మర్కుకు ప్రాంతంలో పెద్ద ఎత్తున భూములు కోల్పోతున్న నేపథ్యంలో ఇక్కడ వారికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తుంది. ఇండస్ట్రియల్ సిటీ ఏర్పాటుతోపాటు ఉపాధి అవకాశాలు పెరగడంతో త్రిబుల్ ఆర్, ఓఆర్ఆర్ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ అవకాశాలు పెరిగే అవకాశం ఉందని ప్రభుత్వం భావిస్తుంది. ఈ ప్రాంతంలో ప్రభుత్వ భూములు ఉన్నందున వాటికి ఈ పార్కుల వల్ల ధర పలుకుతుందని కూడా ఆలోచనలో ఉంది. ఐటీ, ఫార్మా, ఆటోమొబైల్ సహా కొత్త కొత్త రంగాలను త్రిబుల్ ఆర్ చుట్టూ వచ్చేలా చూడాలని ప్రయత్నాలు చేస్తున్నారు. రీజనల్ రింగ్ రోడ్, ఓఆర్ఆర్‌కు సమీపంలో 25 వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ సిటీ ఏర్పాటు పై ప్రభుత్వం ప్రణాళికలు చేయడంతో పాటు కాలుష్య రహిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలని భావిస్తుంది. కాలుష్యమున్న పరిశ్రమలు ఏర్పాటు చేస్తే స్థానికులతో మరో తలనొప్పి వస్తుందని ముందే భావిస్తుంది. హైదరాబాద్‌లో ఉన్న కొంతమంది పెట్టుబడుదాలను గజ్వేల్ నియోజకవర్గం చుట్టూ తీసుకురావాలని ప్రయత్నం చేస్తుందని అధికారులు చెబుతున్నారు. ఇక్కడ ఏర్పాటు చేస్తే పారిశ్రామిక కాలనీలో అన్ని రకాల వస్తువులు కల్పించిన సర్కారు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తుంది. గతంలో వచ్చిన సమస్యలు పునావృత్తం కాకుండా అన్ని జాగ్రత్తలతో ఇండస్ట్రియల్ ట్రస్ట్‌లను ఏర్పాటు చేయాలని అనుకుంటుంది. ఔటర్ రింగ్ రోడ్డు రీజనల్ రింగ్ రోడ్ మధ్య ఇలాంటి క్లస్టర్ ఏర్పాటు చేస్తే ఆయా ప్రాంతాల నుంచి ఉపాధి ఉద్యోగ అవకాశాలు మరింతగా విస్తరిస్తాయని భావిస్తుంది. భూములు కోల్పోయిన వారికి ఇందులోనే ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కూడా ప్రతిపాదన సిద్ధం చేసింది. మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ నిర్మాణం వల్ల అందులో విద్యావంతులు చాలామందికి నష్టపోయారని ప్రభుత్వం గుర్తించింది. ఇది రియాల్టీ రంగానికి బూస్టింగ్ల పనిచేయనున్నది. ఇప్పటికే ఓఆర్ఆర్ సమీపంలో రియాల్టీ బిజినెస్ జోరుగా సాగుతుంది. ఉద్యోగులకు, కార్మికులకు సరుకులు ఇంద్ర నిర్మాణం అవసరం అవుతుంది. దీంతో త్రిబుల్ ఆర్ చుట్టూ వాణిజ్య నిర్మాణాలు చేపట్టడంపై రియల్ ఎస్టేట్ కంపెనీ ఇప్పటికే ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నాయి. రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సిద్ధమైన తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్లో నిధులు సైతం కేటయించింది. రాష్ట్ర ప్రభుత్వం రూ.1500 కోట్లను ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం రీజనల్ రింగ్ రోడ్డుపై ప్రత్యేక దృష్టి పెట్టి పనులు ముందుకు వెళ్లాలని ప్రయత్నాలు చేస్తుంది.

మెదక్ జిల్లాలో..

ఉమ్మడి మెదక్ జిల్లాలో రీజనల్ రింగ్ రోడ్డు 110 కిలో మీటర్ల రోడ్డు విస్తరించనున్నది. ఇందుకు గాను 4.5వేల ఎకరాల భూమిని సేకరించనున్నారు. అందోల్ జోగిపేట పరిధిలో ఐదు గ్రామాలు, గజ్వేల్ పరిధిలో 17 గ్రామాలు, తూప్రాన్ డివిజన్లో 14 గ్రామాలు, సంగారెడ్డి పరిధిలో సుమారు 10 గ్రామాల పరిధిలో భూసేకరణ చేపట్టన్నారు. మొత్తం 54 గ్రామాలు ఉంటే అత్యధికంగా గజ్వేల్‌లోనే 960 ఎకరాల భూమిని రోడ్డు నిర్మాణానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. గజ్వేల్ ప్రాంతంలో ఎక్కువ భూములు కోల్పోతున్న రైతు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఇక్కడ ఐటి, ఫార్మా, పార్క్రామిక రంగాలను త్రిబుల్ ఆర్ చుట్టూ ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలని భావిస్తున్నారు.

తుమ్మ లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించిన చైర్మెన్

నవతెలంగాణ- గజ్వేల్



గజ్వేల్ మండలం దాచారం గ్రామంలో ఇటీవల మాల మహానాడు రాష్ట్ర నాయకులు తుమ్మ శ్రీనివాస్, ఉపాధ్యాయులు తుమ్మ కనకయ్య లా తల్లి తుమ్మ లక్ష్మీ చనిపోవడంతో ఈ విషయం తెలుసుకున్న గజ్వేల్, ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి గజ్వేల్,ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి, కౌన్సిలర్ అర్చన శివకుమార్ సోమవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులు గుండె ధైర్యంతో ఉండాలని వారు ఓదార్చారు. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

నవతెలంగాణ

రెండో ఫేజ్‌లో 27,875 మంది రైతులకు రుణమాఫీ

- రూ 277.21 కోట్లు మాఫీ కానున్న బకాయిలు

నవతెలంగాణ-సిద్ధిపేట

రాష్ట్ర ప్రభుత్వం రెండో పేజ్‌లో లక్షన్నర లోపు రుణాలున్న రైతుల బకాయిలను ఆగస్టు ఒకటిన మాఫీ చేయడానికి చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా జిల్లాలో 27,875 మంది రైతులకు రెండో ఫేజ్‌లో లబ్ధి చేకూరానున్నదనీ అధికారులు తెలిపారు. వీరికి రూ.277.21 కోట్ల మాఫీ కానున్నట్లు తెలుస్తున్నది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రైతులందరికీ రెండు లక్షల బ్యాంకు రుణాలను మాఫీ చేస్తానని హామీ ఇచ్చింది. హామీలలో భాగంగా ఈనెల 18న సిద్ధిపేట జిల్లాలో 53,137 మంది రైతులకు లక్ష లోపు రణాలను తొలి విడతలో భాగంగా రుణమాఫీ చేసింది. వీరందరికీ రూ.290.24 కోట్లు మాఫీ అయింది. మరోసారి రాష్ట్ర ప్రభుత్వం లక్షన్నర లోపు రుణాలున్న రైతులను గుర్తించి రుణాలను మాఫీ చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. రైతు సంక్షేమ పథకాలలో భాగంగా, రైతు నేస్తం పేరిట రైతుల బాకీలను మాఫీ చేస్తున్నది. కానీ చాలామంది రైతులు అర్హత ఉన్నప్పటికీ వివిధ కారణాల చేత వారు బాకీలు మాఫీ కాకపోవడంతో వ్యవసాయ అధికారుల చుట్టూ, బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. ఎలాంటి నిబంధనలు లేకుండా రూ 2 లక్షల లోపు రుణాలున్న వారందరికీ అప్పులు మాఫీ చేయాలని రైతులు, వ్యవసాయ సంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి.

సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన

నవతెలంగాణ-అక్కన్నపేట

సైబర్ నిరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ విజయభాస్కర్ అన్నారు. సోమవారం అక్కన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయవద్దని, ఎలాంటి లింక్స్ పంపించిన ఓపెన్ చేయవద్దని అన్నారు. కొంతమంది అపరిచిత వ్యక్తులు మేము బ్యాంక్ అధికారులమని చెప్పేసి, మీ బ్యాంకు ఏటీఎం కార్డు, ఓటీపీ నెంబర్ వివరాలు అడిగితే అసలు ఇవ్వద్దని అన్నారు. మీ అకౌంట్‌కు సంబంధించిన ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా బ్యాంకుకు వెళ్లి క్లియర్ చేసుకోవాలని సూచించారు. అలాగే గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా పెట్టామని, గ్రామాల్లో ఎవరైనా గంజాయి లాంటి మత్తు పదార్థాలు విక్రయించినట్టు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. మీ యొక్క పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారు. ఏం చేస్తున్నారనేది తప్పనిసరిగా కనిపెడుతూ ఉండాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఏర్పడితే వెంటనే పోలీస్ స్టేషన్‌ను వచ్చి కలవాలని, అత్యవసరమైతే వందకు కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్స్, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

లెక్చరర్ ఉద్యోగంలో మొదటి ర్యాంకు

నవ తెలంగాణ - సిద్దిపేట

టీజీపీఎస్సీ జూనియర్ లెక్చరర్ జనరల్ రిక్రూట్ మెంట్‌లో సిద్దిపేటకు చెందిన బెజ్జంకి శ్రావ్య రెడ్డి రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంకును, మల్టీ జోన్‌లో మొదటి ర్యాంకును సాధించారు. కామర్స్ లెక్చరర్‌గా పోస్టింగ్ కోసం ఆమె ప్రస్తుతం ఎదురుచూస్తున్నారు. శ్రావ్యకు మల్టీ జోన్‌లో మొదట ర్యాంకు రావడంతో కుటుంబ సభ్యులు బుచ్చిరెడ్డి, శోభారాణి, శ్రవణ్ రెడ్డిలు సంతోషం వ్యక్తం చేశారు.

ఈ సీజన్లో ఫసల్ బీమా అమలయ్యేనా

- పత్తి మొక్కజొన్న ముగిసిన పంట బీమా సమయం

నవతెలంగాణ- గజ్వేల్

ఫసల్ బీమా పథకం ఈ సీజన్లో అమలయ్యే అవకాశం ఉందని, రైతులు చర్చిస్తున్నారు. కాని పరిస్థితి భిన్నంగా ఉంటుందని కూడా రైతులు ఆలోచనకు వస్తుంది. గతంలో అమలు చేసిన పథకం నిబంధనాల ప్రకారం ఇప్పటికే పత్తి, మొక్కజొన్నకు సంబంధించిన ప్రీమియం గడువు ముగిసింది. వరి సాగు కింకా కొద్ది రోజులు మాత్రమే మిగిలి ఉన్నది. కానీ పథకం అమలుపై ప్రభుత్వం నుంచి ఇంకా ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో రైతులు ఆందోళన ప్రారంభమైంది. అధికారులకు ప్రభుత్వం నుంచి ఎలాంటి మార్గదర్శకాలు విడుదల కాక స్పష్టత కరువైందని చెప్పాలి. లేక కాలపరిమితి గడువు పెంచుతారా అని రైతులు ఆలోచన చేస్తున్నారు. సీజన్ ప్రారంభంలో 45 రోజులుగా వర్షాలు లేకపోవడం వల్ల మొలక దశలోనే పత్తి, మొక్కజొన్న పంటలకు త్రివే నష్టం వాటిల్లింది. సగానికిపైగా పంటలు సరిగా మొలకెత్తలేదు. ఆలస్యంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మొక్కజొన్న జరగాల్సిన పంట నష్టం జరిగిపోయింది. ఫసల్ బీమా అమలు ఆగితే కొంత న్యాయం జరిగేదని రైతులు భావిస్తున్నారు. ఈ పథకానికి సంబంధించి రైతులపై భారం లేకుండా ప్రీమియం కూడా ప్రభుత్వమే భరించడానికి సన్నద్ధమవుతోంది. కానీ పత్తి, మొక్కజొన్న పంటల ప్రీమియం ముగుస్తుండగా, వరి సాగుకు ఇంకా కొద్ది రోజులే మిగిలి ఉన్నది. ఈ పథకాన్ని గడువు పొడిగించి అమలు చేస్తారా? లేదా వచ్చే సీజన్లో అమలు చేస్తారా? అనే విషయంలో ఇంకా స్పష్టత రాలేదు. ఐదేళ్లుగా ఫసల్ బీమా అమలుకు నోచుకోక. ఏటా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంటలకు అపార నష్టం సంభవించిన వేళ. రైతుకు ఇక దేవుడే దిక్కు అనే పరిస్థితి నెలకొన్నది. గత ప్రభుత్వం కేంద్రం సహకారంతో అమలవుతున్న ఈ పథకం నుంచి వివిధ కారణాల వల్ల వైదొలగడమే ఇందుకు కారణం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక. ఈ విషయాన్ని గుర్తించి పథకాన్ని పున:రుద్ధరించడానికి నిర్ణయించిన సంగతి తెలిసిందే, యూనిట్గా తీసుకొని బీమా వర్తింప చేస్తున్నారు. పత్తి, మొక్కజొన్న ఇతర పంటలను జిల్లాలో పత్తి



సాగుదే. గతంలో ఈ పథకం అమలైనప్పుడు. ప్రభుత్వం మొక్కజొన్న ఎకరాకు రూ.25వేల బీమా సౌకర్యాన్ని కల్పించగా రైతు ఇందులో 2శాతంగా అంటే రూ.500లు ప్రీమియంగా చెల్లించాల్సివచ్చేది. వరి ఎకరాకు రూ.34 వేలు బీమా వర్తింపునకు 2శాతంగా రూ.680లు ప్రీమియం, కంది ఎకరాకు రూ.14వేలు భీమా వర్తించే అవకాశం ఉండగా. ఇందులో 2శాతంగా రూ.280లు ప్రీమియం, పత్తికి ఎకరాకు రూ.1750 ప్రీమియం చెల్లించాల్సి వచ్చేది. పెరిగిన ఈ ప్రీమియం కూడా ప్రస్తుతం ప్రభుత్వమే భరించడానికి నిర్ణయించింది. కొత్తగా అమలుచేయబోతున్న పథకంలో గతంలో ఉన్న మొక్కజొన్న పంటతోపాటు వరి పంటను కూడా గ్రామం, మండలం యూనిట్‌గా తీసుకోనున్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సందర్భంలో పథకం నిబంధనల ప్రకారం రైతులకు పరిహారం చెల్లింపులు జరుగుతాయి.

బీజేపీ మండల కార్యవర్గ సమావేశం

నవతెలంగాణ-మర్కుక్

ప్రజా సమస్యలపై బీజేపీ కార్యకర్తలు నిరంతరం పోరాటం చేయాలని బీజేపీ మర్కుక్ మండలాధ్యక్షులు సాయి రెడ్డి రాంరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన మర్కుక్‌లో బీజేపీ మండల కార్యవర్గ సమావేశం ఆయన అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు హామీలను మరచి, బడ్జెట్లో వాటికి నిధులు కేటాయించకపోవడం బాధాకరమన్నారు. బీసీ, ఎస్సీ రైతు డిక్లరేషన్ అంటూ ఎన్నో డిక్లరేషన్ పేరుతో ఎన్నికలలో ఓట్లు వేయించుకొని, డిక్లరేషన్‌కి బడ్జెట్ కేటాయింపులు చేయలేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులే కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందన్నారు. స్థానిక సంస్థలు ఎన్నికలలో బీజేపీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. గ్రామాలలో వార్డు సభ్యులు సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మెన్లు జెడ్పీటీసీ, రిజర్వేషన్ల వారీగా అభ్యర్థులను సిద్ధం చేసి కార్యకర్తలు అందరూ వారు గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ప్రజల ఆదరణ ఉన్నవారికి ప్రజలు పట్టం కట్టారన్నారు. గ్రామాలలో ఉన్న సమస్యలను ఎంపీలు రఘునందన్ రావు, ఈటల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయాలన్నారు. మండలంలో కొండపోచమ్మ జలాశయం నింపి కాలువల ద్వారా రైతులకు నీళ్లు, అందించే వరకు అధికార పార్టీతో బీజేపీ పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ బీజేపీ మండలాధ్యక్షులు టి. రమేష్ గుప్తా, కానుకంటి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా ఉపాధ్యక్షులు



కుడిక్యాల రాములు, రాజేందర్ సింగ్, మండల ప్రధాన కార్యదర్శి ఉపాధ్యక్షులు మహేష్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ సింగం సత్తయ్య మాజీ ఎంపీటీసీ నర్సింలు, కుంట సత్యం, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు ఏపీ శ్రీనివాస్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు కిసాన్ మోర్చా అధ్యక్షులు పాండు సింగ్, పంజా మధు బీజేవైఎం మండల అధ్యక్షులు, మండల బీజేవైఎం ప్రదాన కార్యదర్శి సె కొండ బాలకృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ కిషోర్ రెడ్డి, వివిధ గ్రామాల బీజేపీ నాయకులు తదితరులున్నారు.

రిజర్వేషన్ల సాధనకు ఐక్యంగా పోరాడుదాం

- కాస్తి శ్రీనివాస్

నవతెలంగాణ-దుబ్బాక

అగ్రవర్ణాల చేతిలో తెలంగాణ బందీ అయిందని రాష్ట్రంలో గత కొన్నేళ్లుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు రాజ్యాంగపరంగా కల్పించిన రిజర్వేషన్లను ఎత్తి వేసేందుకు పాలకులు కుట్రలు పన్నారని తెలంగాణ రాష్ట్ర ప్రజా సంకల్ప ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు, న్యాయవాది కాస్తి శ్రీనివాస్ ఆరోపించారు. బడుగు, బలహీన వర్గాలకు న్యాయపరంగా దక్కాల్సిన రిజర్వేషన్ల వాటాను అగ్రవర్ణాలు కొల్లగట్టుకుపోతున్నారన్నారు. సోమవారం దుబ్బాకలో మీడియాతో వారు మాట్లాడుతూ, పాలకులలో జవాబుదారితనం, పారదర్శక లోపించిందన్నారు. అగ్రవర్ణాలకు అందలం ఎక్కిస్తూ బడుగు, బలహీన వర్గాలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. కుల



గణన చేపట్టి రిజర్వేషన్లు కల్పించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తూ అట్టడుగు వర్గాల ప్రజలను అనగతొక్కే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. ఇకనైనా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల మేధావులు, నాయకులు సంఘటితమై రిజర్వేషన్ల వాటా కోసం ఐక్య పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా సంకల్ప ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ రామకృష్ణ ప్రభు, ఎమ్మ యాదగిరి, సామల నాగరాజు, ఎం.రాజు ఉన్నారు.

స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా సమస్యలపై పోరాడండి

నవ తెలంగాణ - దుబ్బాక



త్వరలో జరగబోవు స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా బీజేపీ శ్రేణులు పనిచేయాలని, తమ వార్డుల్లో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించి ప్రజల పక్షాన పోరాటం చేయాలని బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. శ్రేణులు క్రియాశీలకంగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. సోమవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలో జరిగిన బీజేపీ మున్సిపల్ కార్యవర్గ సమావేశానికి మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శ్రేణులకు దిషానిర్దేశం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దొందు దొందేనని విమర్శించారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంబటి బాలేష్, మున్సిపల్ అధ్యక్షుడు సుభాష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తుల ఉమా, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు సత్తు తిరుమల్ రెడ్డి, సుంకు ప్రవీణ్, శ్రీకాంత్, రాజశేఖర్, భాస్కర్, గవ్వల రమేష్, బెజ్జంకి సప్తగిరి, పెంటం కిషన్, నిహాల్, రమణ రెడ్డి, దళిత పట్టణ అధ్యక్షుడు గంభీర్ పూర్ కనకరాజు, ఉపాధ్యక్షుడు ఆసరాజు, తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు సేవ చేయడం ఎంతో సంతృప్తిగా ఉంటుంది

- మానవసేవే మాధవసేవ
- రుద్రారం మాజీ ఉపసర్పంచ్ గురుక పరుశరములు

నవతెలంగాణ-మిరుదొడ్డి

పేద ప్రజలకు సేవ చేయడంలో ఎంతో సంతృప్తిగా ఉంటుందని రుద్రారం గ్రామ మాజీ ఉపసర్పంచ్ గురుక పరుశురాములు అన్నారు. సోమవారం అక్బర్‌పేట భూంపల్లి మండలం రుద్రారం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన చీమిడి ఎల్లయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారికి వారి కుటుంబానికి 50 కేల బియ్యం అందించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ మానవసేవే మాధవసేవనే నినాదంతో పేద ప్రజలకు సేవ చేయడం వలన నాకు ఎంతో సంతోషంగా ఉంటుందని అన్నారు. తనకు తోచిన సహాయాన్ని పేదలకు పంచాలని ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో బోయిని రామస్వామి దీపంపల్లి కనకయ్య తోడేటి కృష్ణ చీమిడి నర్సయ్య, చీమిడి దుర్గయ్య, పిదారే ప్రవీణ్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

మాలపల్లిలో ఛలో ఢిల్లీ కరపత్ర ఆవిష్కరణ

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలం మాలపల్లి గ్రామంలో సోమవారం జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో చేపట్టే ఛలో డిల్లీ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజు మాట్లాడుతూ ఆగస్టు 7,8,9 తేదీల్లో జాతీయ మాలమహానాడు ఆద్వర్యంలో చేపట్టే



హలో మాల ఛలో డిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఢిల్లీలో మూడు రోజులు జరిగే సామాజిక చైతన్య దీక్షలకు జాతీయ నాయకులు హాజరవుతారని తెలిపారు.

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకి ఆకారం వాసి ఎంపిక

నవతెలంగాణ - దుబ్బాక రూరల్

దుబ్బాక మండలం ఆకారం గ్రామానికి చెందిన సిద్దిపేట గౌతమ్ మోడల్ స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు మల్లేశం (ఎన్ఎం ఎన్ఐఎస్ కో- కో)1 ఇయర్ శిక్షణ కోసం స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా బెంగుళూర్ సెంటర్‌కు సోమవారం ఎంపికయ్యారు. ఈ సంధర్భంగా సిద్దిపేట ఖోఖో క్రీడాకారులకు, ఖోఖో



క్రీడాభిమానులకు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు సంతోష్ రమని, మల్లేశం ఎన్ఎస్ఎన్ఐఎస్ విజయ వంతంగా పూర్తి చేసుకుని ఉత్తమ ఖోఖో కోచ్‌గా ఎదుగాలని అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రేణుక ఎల్లమ్మ దేవాలయంలో చోరీ

నవతెలంగాణ-చేర్యాల

రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన సంఘటన చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలో చోటుచేసుకుంది. ఆలయ కమిటీ అధ్యక్షులు తాటిపాముల బాలయ్య తెలిపిన వివరాల మేరకు దేవాలయంలో పూజారి రోజువారీగా సోమవారం పూజలు చేయడానికి వెళ్లగా దేవాలయం గేట్ వేసిన తాళ్లం పగులగొట్టి ఉందని లోపలికి వెళ్లి చూడగా రేణుక ఎల్లమ్మ ముక్కుపుడక లేకపోవడంతో గమనించారని తెలిపారు. ముక్కుపుడక విలువ సుమారు రూ.15 నుంచి 20 వేలు ఉంటుందని తెలిపారు.